ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 02-01- 2025 | సంపుటి: 15 , సంచిక: 274, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

పని చేయని వారిని

ఉపేక్షించేది లేదు

స్థానిక ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేయనున్నాం: సీఎం రేవంత్

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, కార్పొరేషన్ - చైర్మన్లు 4 స్తంభాల్లా నిలబడి పనిచేయాలి

పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డోళ్లకే టికెట్లు - కుదరని చోట నామినేటెడ్ పోస్టుల్లో..

కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

హైదరాబాద్, జనవరి 1 (ప్రజాకలం ప్రతినిధి):

'నేను మారాను.. మీరూ మారాలి'అంటూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇకపై పార్టీ నాయకులకు ఎక్కువ సమయం కేటాయిస్తానని అన్నారు. నిరుటితో పోలిస్తే కొత్త ఏడాది తనలో మార్పు వచ్చిందన్నారు గత ఏడాదికి భిన్నంగా తాను బుధవారం ఉదయం నుంచి మంత్రులకు, ఇతర నేతలకు ఫోన్లు చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ వస్తున్నానని వెల్లడించారు. పార్టీ ఎమ్మెల్యేలూ కిందిస్థాయి నాయకులకు ఫోన్లు చేసి శుభాకాంక్షలు తెలపాలని, వారి యోగక్షేమాలు ఆరా తీయాలని సూచించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని గుర్తుచేస్తూ... పార్టీ ఎమ్మెల్యేలు సహా ప్రజాప్రతినిధులందరి పనితీరుకు సంబంధించి రిపోర్టు కార్డు తన దగ్గర ఉందని, ఎవరు ఏ మేరకు పనిచేస్తున్నారు.. ఎవరిని గుర్తించి ఏ బాధ్యతలు అప్పగించాలన్నది తనకు తెలుసునన్నారు. పని చేయని వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తన పనితీరుపైనా రిపోర్టు కార్డును తెప్పించుకున్నానని చెప్పారు. "నా గురించి మీరు అనుకుంటున్నట్టే మీ గురించీ కింది స్థాయి నేతలూ అనుకుంటారు అని గుర్తెరగాలి" అని వ్యాఖ్యానించారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని పలువురు మంత్రులు,

తరువాయి 2వ పేజీలో...

900 కోట్లు తాగేశారు

మద్యం అమ్మకాల్లో కొత్త ఏడాది జోష్

హైదరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్‌లో బీఏసీ కౌంట్ 500 దాటిన కేసులు 9.. గరిష్ఠంగా 550 కౌంట్

డిసెంబరు చివరి రెండ్రోజుల్లో 900 కోట్ల విక్రయాలు!

హైదరాబాద్, జనవరి 1 (ప్రజాకలం ప్రతినిధి):

రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఏడాది సంబరాలకు మద్యం భారీగా కొనుగోలు చేసేశారు. మద్యం ప్రియులు రికార్డు స్థాయిలో కొనుగోళ్లు చేశారు. డిసెంబరు నెల చివరి 9 రోజుల్లో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. 9 రోజుల్లోనే రూ.2166 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అంటే మందుబాబులు ఎంతలా 'స్టాగేశారో' అర్థం చేసుకోవచ్చు! వందలాది ఫాంహౌసులు, హోటళ్లు, బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, క్లబ్‌ల్లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. యువత మద్యం మత్తులో ఉర్రూతలూగారు. మందు, విందుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు నెల చివరి 9 రోజుల్లో రూ.2166 కోట్ల మద్యం విక్రయాలు జరగ్గా.. ఒక్క గ్రేటర్ హైదరాబాద్‌లోనే రూ.757.2 కోట్ల విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇక డిసెంబరులో రాష్ట్రంలో తలసరి మద్యం వినియోగం రూ.1250గా నమోదైంది. అంటే రాష్ట్ర జనాభా దాదాపు 4 కోట్లు ఉంటే.. ఒక్క నెలలో రూ.5 వేల కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మద్యం విక్రయాల్లో ఇదో కొత్త రికార్డు అని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎక్సైజ్ అధికారవర్గాలు తెలిపిన అంచనా గణాంకాల ప్రకారం డిసెంబరు 31 వరకు ఎక్సైజ్ శాఖ రూ.3600 కోట్ల విలువైన మద్యాన్ని దుకాణాలకు విక్రయించింది. గరిష్ఠ విక్రయ ధర (ఎంఆర్‌పీ)పై ప్రభుత్వం 20 శాతం తక్కువకు లైసెన్స్ షాపులకు సరఫరా చేస్తుంది.

తరువాయి 2వ పేజీలో...

విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

సమాజంలో విద్య ద్వారానే గుర్తింపు వస్తుంది : మంత్రి ఉత్తమ్

కోదాడ, జనవరి 1:పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కోదాడలోని ముస్లిం, మైనార్టీ బాలికల పాఠశాలను ఎమ్మె ల్యే పద్మావతిరెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాలలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు వచ్చానని, సమాజంలో విద్య ద్వారానే గుర్తింపు వస్తుందన్నారు.అందుకోసమే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ప్రతీ నియోజకవర్గంలో రూ.300 కోట్ల తో అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. అదేవిధం గా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని రాబోయే కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 100 శాతానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వివిధ సమస్యలను విద్యార్థులు మంత్రి దృష్టి తీసుకొని రాగా నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు అందరూ ఇంగ్లీషులో మాట్లాడటం చాలా సంతోషమన్నారు. అలాగే ఉపాధ్యాయులు రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా అభినందనీయమన్నారు. ఇంటర్, పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి మాట్లాడుతూ మంత్రి నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులతో జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాలని డిగ్రీ వరకు అప్‌గ్రేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీవో సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ వాజీద్, ఎంఈవో సలీంషరీఫ్, ప్రిన్సిపాల్ మాధురిశర్మ, ఆర్‌ఐ రాజేష్,

ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తాం

హుజూర్‌నగర్, జనవరి 1 : ప్రతి ఎకరాకూ సాగునీరు అందించేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని కోర్టు సముదాయాన్ని పరిశీలించి బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌తో కలసి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకాలు నిర్మించి ఆయకట్టు, నాన్ ఆయకట్టుకు నీరు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వందల కోట్లతో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, మునిసిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి,దొంగరి వెంకటేశ్వ ర్లు, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్, జక్కుల వీరయ్య, కాల్వ శ్రీనివాస్, తన్నీరు మల్లికార్జున్‌రావు, నారపరాజు శ్రీనివాసరావు, చల్లా కృష్ణయ్య, నట్టె సత్యనారాయణ, రేణుక, సుందర్, బాలకృష్ణ, ప్రవీణ్, ప్రదీప్తి, దీపిక, అజీజ్‌పాష, సైదా, సురేషకుమార్, క్రాంతి, నాగార్జున పాల్గొన్నారు.

దేవాలయాలు కిటకిట!

కొత్త సంవత్సర వేళ తరలివచ్చిన భక్తులు

గుట్ట నృసింహుడి దర్శనానికి 50 వేల మంది

వేములవాడకు వేంచేసిన 40 వేల మంది

హైదరాబాద్, జనవరి 1 (ప్రజాకలం ప్రతినిధి):

కొత్త సంవత్సరం సందర్భంగా బు?ధవారం రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని బిర్లామందిర్, చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి, సనత్‌నగర్‌లోని రేణుక ఎల్లమ్మ, జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి, దిల్‌సుఖ్‌నగర్‌లోని షిర్డీసాయి ఆలయాలకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. గంటల కొద్దీ క్యూలైన్లలో బారులుతీరి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాదంతా సుఖశాంతులతో ఉండాలని మొక్కుకున్నారు. యదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట దివ్యక్షేత్రంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దివ్యాంగులు, మహిళలు, చంటిపిల్లల తల్లులను తూర్పు రాజగోపురం వద్దకు తరలించేందుకు ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించారు. 50 వేల మంది భక్తులు లక్ష్మీనృసింహుడిని దర్శించుకోగా, ధర్మ దర్శనానికి రెండు గంటలు, వీఐపీ టికెట్ దర్శనానికి గంట సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. పాతగుట్ట ఆలయంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామిని 40 వేల మందికిపైగా భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. వేములవాడలోని బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయానికీ భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం రామయ్య సన్నిధి, వరంగల్ నగరంలోని భద్రకాళి, వేయిస్తంభాల దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మేడ్చల్ జిల్లాలోని కీసర శివాలయం, రంగారెడ్డి జిల్లా చిలుకూరులోని బాలాజీ దేవాలయం వద్ద భక్తుల రద్దీ నెలకొంది.

ఏసీబీ, ఈడీ కేసులను దీటుగా ఎదుర్కొంటా

నాది తప్పయితే.. రేవంత్ చేసిందీ తప్పే

ఫార్ములా-ఈ రేస్‌ను రద్దు చేసినందుకు ఆయనపై కూడా కేసు పెట్టాలి

సుప్రీంకోర్టు తిట్లు తిన్న ఏకైక సీఎం రేవంత్: కేటీఆర్

హైదరాబాద్, జనవరి 1 : "నాడు పురపాలక శాఖ మంత్రిగా ఫార్ములా –ఈ రేసు ఈవెంట్‌కు నేను అనుమతిస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి దాన్ని రద్దు చేశారు. ఈ విషయంలో నేను చేసింది తప్పయితే.. ఇప్పుడు రేవంత్ చేసింది కూడా తప్పే. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదు. ఈ మేరకు రేవంత్‌పైనా కేసు పెట్టాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తనపై ఏదో ఓ కేసు నమోదు చేసి, జైలుకు పంపాలని ఆరు సార్లు ప్రయత్నించారని పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పుల తడకగా ఉందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధంలేని అంశాలను అందులో ఇరికించారన్నారు. తాను ఇలాంటి వాటికి భయపడనని, ఏసీబీ కేసు, ఈడీ నోటీసును న్యాయపరంగా ఎదుర్కొంటానన్నారు. రైతు భరోసాను కుదించే ప్రయత్నంలో భాగంగా సెల్ఫ్ డిక్లరేషన్ అంశాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. సుప్రీం కోర్టుతో తిట్లు తిన్న ఏకైక సీఎం రేవంత్‌రెడ్డి మాత్రమేనని.. చివరకు ఆయన కోర్టుకు క్షమాపణ చెప్పాల్సి వచ్చిందన్నారు. అప్పు చేయకపోవడమే అభివృద్ధి అన్న రేవంత్... ఇప్పుడు రూ.1.35లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని ప్రశ్నించారు. అందులో ఆర్ఆర్‌ట్యాక్స్ రూపంలో ఢిల్లీ పెద్దలకు ఎన్ని ముడుపులు వెళ్తున్నాయో చెప్పాలన్నారు. కాంగ్రెస్ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలంతా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే పనిలో ఉన్నారని, ఒక్కొక్క మంత్రి ఒక్కొక్క అవినీతి దుకాణం తెరిచారని ఆరోపించారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజల తరఫున తమ పార్టీ ఇచ్చేది మైనస్ మార్కులేనని చెప్పారు. సమాజంలో ఏ ఒక్కరిని అడిగినా.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండ బూతులు తిడుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన రేవంత్‌రెడ్డి సర్కార్‌కు లేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెసలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల స్థానాల్లో ఈ ఏడాది ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఏడాదంతా పార్టీ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్, డైరీని కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

సాగర్ స్పిల్‌వేలో మళ్లీ గుంతలు!



మరమ్మతులు చేసి రెండేళ్లు కూడా గడవలే..

ప్రమాదంలో నాగార్జునసాగర్ జలాశయం

హైదరాబాద్/నాగార్జునసాగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల వరదాయిని అయిన నాగార్జునసాగర్ జలాశయం ప్రమాదంలో పడింది. సాగర్‌కు ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నా.. డ్యామ్‌కు రక్షణ కల్పించే శాశ్వత చర్యలు చేపట్టడం లేదు. సాగర్ స్పిల్‌వే ఓగీ(క్రెస్ట్ గేట్ల నుంచి విడుదలయ్యే నీరు వెళ్లే ప్రదేశం)లో గుంతలు బయటపడ్డాయి. స్పిల్‌వే ఓగీకి రూ.16.54 కోట్లతో మరమ్మతులు చేసి రెండేళ్లు కూడా కాలేదు. సాగర్ డ్యామ్ 26 బ్లాకులుగా ఉండగా ఆయా బ్లాకుల్లో 1-6 మీటర్ల లోతు వరకు గుంతలు ఏర్పడ్డాయి. సుదీర్ఘ విజ్ఞప్తుల అనంతరం గత ప్రభుత్వం మరమ్మతులకు ఉపక్రమించింది. కీలకమైన స్పిల్‌వే ఓగీతో పాటు బకెట్ పోర్షన్ (నీళ్లు డ్యామ్ నుంచి కిందికి దిగి.. సుడులు తిరుగుతూ వెళ్లే ప్రదేశం)లో మరమ్మతులకు రూ.16.54 కోట్లు అవుతాయని అంచనా వేసి, టెండర్లు పిలిచారు. అయితే కీలక ప్రాజెక్టుల పనులు చేసే ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలేవీ ముందుకు రాలేదు. ప్రభుత్వం నిధులు ఇచ్చినప్పుడే తీసుకోవడానికి సిద్ధపడిన ఓ సంస్థ టెండర్లు వేసి.. పనులు దక్కించుకుంది. కానీ, స్పిల్‌వే ఓగీతో పాటు బకెట్ పోర్షన్ మరమ్మతులకు

తరువాయి 2వ పేజీలో...

ఏని చేయని వారిని

ఉపేక్షించేది లేదు

మొదటి పేజీ తరువాయి...

పార్టీ ప్రజా ప్రతినిధులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో రేవంత్ అరగంట పాటు సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, పొన్నం, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు బాలూ నాయక్, మధుసూధన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, మఖన్‌సింగ్ ఠాకూర్, రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, పర్ణికా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో తెలిసి తప్పుచేయలేదు

రానున్న వంద రోజుల్లో పురపాలికలు సహా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తికానున్నాయని భేటీ సందర్భంగా నేతలతో రేవంత్ చెప్పారు. "వచ్చే వంద రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలున్నయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతోంది. ఎలాగూ గెలుస్తున్నం కదా అని ఆటను లైట్‌గా తీసుకోవొద్దు. భారం మొత్తం కెప్టెన్‌పైనే వదిలేయొద్దు. ఫీల్డింగ్, కీపింగ్, బౌలింగ్.. ఇలా ఎవరి నైపుణ్యాన్ని వారు సమష్టిగా ప్రదర్శిస్తేనే ఆటను గెలుస్తం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నాలుగు స్థంభాల్లా నిలబడి అభ్యర్థుల్ని గెలిపించాలి" అని వ్యాఖ్యానించారు. రుణమాఫీ సహా రైతులకు అమలు చేసిన పథకాల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో సానుకూలత ఉందని, సంక్రాంతి తర్వాత రైతు భరోసా కూడా అమలు చేయనున్నామని చెప్పారు. వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలిసికట్టుగా పనిచేసి.. కార్యకర్తలనూ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఎలాంటి గ్రూపు తగాదాలూ లేకుండా చూసుకోవాలని, ఉన్నచోట్ల సర్దుకుపోయి ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. "ఏడాది పాలనలో మనకు తెలిసి తప్పు చేయలేదు. తెలియకుండా జరిగిన తప్పులపై చర్యలు తీసుకున్నాం" అని వ్యాఖ్యానించారు. ఏడాది పాలన అనుభవాలు వచ్చే నాలుగేళ్లకు ఉపయోగపడతాయన్నారు. అంగన్‌వాడీలు, డీలర్ల నియామకాల్లో పార్టీ నాయకులకు అవకాశం ఇవ్వాలంటూ ఓ మంత్రి కోరగా.. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకుని పారదర్శకంగా నియామకాలు చేపట్టకుంటే తప్పుడు సంకేతాలు వెళతాయని చెప్పారు.

పార్టీ కోసం కష్టపడ్డోళ్లకే టికెట్లు!

పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డ నేతలకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలంటూ పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కనీసంగా 80 శాతం టికెట్లు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలకే ఇవ్వాలన్నారు. స్థానిక పరిస్థితుల కారణంగా ఇవ్వలేకపోయిన చోట్ల.. జిల్లా స్థాయిల్లో ఉండే నామినేటెడ్ పోస్టుల్లో వారిని సర్దుబాటు చేయాలని సూచించారు. అన్ని మునిసిపాలిటీలు, జెడ్పీల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ అభ్యర్థులను గెలిపించే విషయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. మండలాల వారీగా బాధ్యతలు తీసుకుని పని చేయాలన్నారు. కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆషామాషీగా గెలిచిన వారు కాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అభ్యర్థులను గెలిపించి వారి సమర్థత నిరూపించుకోవాలని సూచించారు.

నవ వసంతంలో విజయ గీతికగా..ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. "నవ వసంతంలో విశ్వవేదికపై.. విజయ గీతికగా తెలంగాణ స్థానం.. ప్రస్థానం ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం సుఖ సంతోషాలను నింపాలని మనసారా కోరుకుంటూ.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు" అంటూ బుధవారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కాగా ముఖ్యమంత్రి సహాయనిధికి సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యం రూ.20లక్షలను అందజేసింది. ఈ మేరకు బుధవారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత చెక్కును సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కలిసి అందజేశారు.

900 కోట్లు తాగేశారు

మొదటి పేజీ తరువాయి...

వారి కమిషన్‌ను లెక్కిస్తే రూ.720 కోట్లు అవుతుంది. అంటే డిసెంబరులో మొత్తం మద్యం విక్రయాలు రూ.4320 కోట్లు జరిగాయి. కొత్త సంవత్సరం వేడుకల్లో సహజంగానే ఏటా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా జరుగుతుంది. అలాగే రాష్ట్రంలోని మద్యం తయారీ కేంద్రాల నుంచి ప్రభుత్వ అనుమతుల్లేకుండా మద్యం బయటికి వస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ మద్యం, ఐదు జిల్లాల పరిధిలో గుడుంబా విక్రయాలు కలిపితే రూ.500 కోట్లకు పైనే ఉంటుంది. ఈ లెక్కన రాష్ట్ర ప్రజలు గత నెలలో మద్యపానం కోసం చేసిన ఖర్చు దాదాపు రూ.5 వేల కోట్లవుతుంది. ఇందులో డిసెంబరు 30, 31 తేదీల్లో మద్యం విక్రయాల వాటా దాదాపు రూ.900-1000 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

అడుగడుగునా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

కొత్త సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశృతులు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. మద్యం అనుమతులు ఉన్న ఈవెంట్ల నిర్వాహకులు మద్యం సేవించిన వారి కోసం ప్రత్యేకంగా డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలని షరతులు విధించారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, హెచ్చరికలు చేసినా మందు బాబులు మాత్రం తగ్గేదే లేదంటూ రోడ్డెక్కారు. ఫుల్లుగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో బ్లడ్ అల్కహాల్ కౌంట్ (బీఏసీ) 51-100 వరకు వచ్చినవారు 554 మంది, 101-200 వరకు 474, 201-300 వరకు 85, 301-400 వరకు 22, 401-500 వరకు 8 మంది, కౌంట్ 500 దాటినవారు ఐదుగురు ఉన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరి?ధిలో 839 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీరిలో బీఏసీ కౌంట్ 100-300 వరకు ఉన్నవారు 366 మంది, 300-500 వరకు వచ్చిన వారు 24 మంది, కౌంట్ 500 పైబడిన వారు నలుగురు ఉన్నారు. రాచకొండ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో అత్యధిక బీఏసీ కౌంట్ 339గా ఉంది. పంజాగుట్ట ద్వారకాపురిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో టీఎస09ఈకే 3617 వాహనం నడుపుతున్న రియాజుద్దీన్‌ను ట్రాఫిక్ పోలీసులు పరీక్షించారు. బీఏసీ కౌంట్ 550 రావడంతో వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఆ వాహనంపై హెల్మెట్ లేకుండా నడిపిన 10 చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి.

287ఈవెంట్లకు ఎక్సైజ్‌శాఖ అనుమతి

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం పార్టీలకు రాష్ట్రవ్యాప్తంగా 287 ఈవెంట్లకు ఎక్సైజ్ శాఖ అనుమతిచ్చింది. వీటిలో అత్యధికంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 243 ఉండగా, ఇతర జిల్లాల్లో 44 ఉన్నాయి. ఈవెంట్‌లో పాల్గొనేవారి సంఖ్య, మద్యం వినియోగం ఆధారంగా ఈ అనుమతులను ఎక్సైజ్ శాఖ జారీచేస్తుంది. అనుమతి ధర రూ.5 వేల నుంచి రూ.2.50 లక్షల వరకు ఉంటుంది. మొత్తం ఈవెంట్లతో ఈసారి రూ.56.46 లక్షల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. 2023లో 224 ఈవెంట్లకు అనుమతులివ్వగా రూ.44.76 లక్షల ఆదాయం వచ్చింది.

ఐదుగురికి డ్రగ్స్ పాజిటివ్!

డిసెంబరు 31 రాత్రి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో తెలంగాణ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ) అధికారులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్ టెస్టింగ్ కిట్లతోపాటు మత్తుమందును పసిగట్టే పోలీసు జాగిలాలను రంగంలోకి దింపారు. పబ్బులు, రిసార్టులతో పాటు రోడ్ల మీద ఎన్‌సీబీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వేర్వేరు ప్రాంతాల్లో మత్తుమందులు వాడిన ఐదుగురు యువకులు పట్టుబడ్డారని, డ్రగ్ టెస్టులో పాజిటివ్ రావడంతో వారిని అదుపులోకి తీసుకున్నామని ఎన్‌సీబీ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఓ ప్రకటనలో తెలిపారు. మరోవైపు ఎక్సైజ్ పోలీసులు 30 నుంచి 40 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మంగళవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొందరు గంజాయితో పట్టుబడ్డారు. బంజారాహిల్స్ పరిధిలో రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి దొరికింది. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఆర్ నగర్ పరిధిలో 3.37 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

హైదరాబాదీల మనసు విశాలం!

హైదరాబాద్ ప్రజలు ఎంతో విశాల హృదయం కలిగిన వారు! మనోళ్లు చేసిన ఖర్చు, ఇచ్చిన టిప్పులతో ఈ విషయం వెల్లడైంది! కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి ఓ వ్యక్తి రూ.18 వేలు ఖర్చు చేశారని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వెల్లడించింది. అంతేనా ఓ ఆర్డర్ డెలివరీ చేసిన పార్ట్‌నర్‌కు రూ.1000 టిప్ ఇచ్చిన వ్యక్తి కూడా దేశం మొత్తం హైదరాబాద్‌లోనే ఉన్నారని తెలిపింది. బ్లింకిట్ అయితే దేశం మొత్తంమీద తమ ప్లాట్‌ఫామ్‌పై డెలివరీ పార్టనర్లకు టిప్‌ల రూపంలో డిసెంబరు 31న రూ.1.80 లక్షలు ఇచ్చారని.. హైదరాబాద్‌లో ఒక్కరే ఏకంగా రూ.2500 టిప్ ఇచ్చారని వెల్లడించింది.

బీసీలకిచ్చిన హామీల

అమలేది సీఎం?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జనవరి 1 : ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో ఆర్భాటంగా బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. బీసీ వర్గాలకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. శుక్రవారం ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బీసీలకిచ్చిన హామీలను అమలు చేయాలన్న డిమాండ్‌తో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపుపై కాలయాపన చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా.. హామీల అమలుపై రేవంత్ సర్కార్ దృష్టి పెట్టడంలేదని ఆరోపించారు. బీసీ కుల సంఘాలతోపాటు విద్యార్థి, ఇతర సంఘాల మద్దతుతో సావిత్రీబాయి ఫూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3న మహాసభ నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.

సాగర్ స్పిల్‌వేలో మళ్లీ గుంతలు!

మొదటి పేజీ తరువాయి...

అవసరమైన సామగ్రి తరలించాలంటే ఏపీవైపు ఉన్న మార్గమే కీలకం. కమీషన్ల కక్కుర్తితో ఆ ప్రాంత ప్రజాప్రతినిధి నెలరోజుల పాటు సామగ్రిని తరలించకుండా అడ్డుకున్నారు. ఆ ప్రజాప్రతినిధులతో ఎలాగోలా సంప్రదింపులు జరిపి పనులు ప్రారంభించారు. గుంతలు పడిన ప్రదేశాన్ని ఎయిర్ వాటర్ జెట్‌తో శుభ్రం చేసి, ఆ తర్వాత గ్రౌటింగ్, డ్రిల్ చేసి, రాడ్లు బిగించి, పాత, కొత్త కాంక్రీట్‌కు కెమికల్ ట్రీట్‌మెంట్.. ఇలా క్రమక్రమంగా పనులు చేయాల్సి ఉండగా అలాంటివేమీ జరగలేదని నిపుణులు గుర్తించారు. పనులన్నీ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్‌తో పాటు కేంద్ర జలవనరుల సంఘం పర్యవేక్షణలో చేస్తే ఫలితాలు వస్తాయని, అలా కాకుండా గుడ్డిగా చేయడం వల్ల ఓగీ మరమ్మతులు ఎక్కువ కాలం ఉండవని తేల్చారు. అనుకున్నట్లుగానే స్పిల్‌వే ఓగీలో మళ్లీ గుంతలు బయటపడ్డాయి. నాగార్జునసాగర్ ఆపరేషన్, మెయింటెనెన్స్ విషయంలో అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన రాష్ట్ర నిర్మాణ సంస్థలను ఒప్పించే ప్రక్రియను గత ప్రభుత్వం చేయలేదు. ఇక ఈ ప్రాజెక్టు ఓఅండ్‌ఎం నిధులను గ్రీన్ చానల్ జాబితాలో పెట్టి ఉంటే కీలక సంస్థలు పనులు చేసేందుకు ముందుకు వచ్చేవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా మరమ్మతులను జాగ్రత్తగా చేయించాలని కోరుతున్నారు.

త్రిశంకు స్వర్గంలో సాగర్ నిర్వహణ

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ అనంతరం శ్రీశైలం నిర్వహణను ఏపీ చూస్తుండగా.. సాగర్ నిర్వహణ తెలంగాణ చూసేది. 2023 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాటి ఏపీ సీఎం జగన్ ఆదేశాలతో పోలీసు యంత్రాంగమంతా సాగర్‌పైకి దండెత్తి, ఏపీ వైపు ఉన్న 13 గేట్లను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత ప్రాజెక్టు నిర్వహణ దైవాధీనంగా మారింది. గత ఏడాది నిర్వహణ పనులన్నీ తెలంగాణే చూసుకున్నా.. ప్రాజెక్టు కృష్ణాబోర్డు పాక్షిక నియంత్రణలో ఉంది. ప్రాజెక్టు నిర్వహణను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తే.. మరమ్మతులు చేసే అవకాశాలున్నాయి.

రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి 01: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను న్యూఢిల్లీలో విలేకర్ల సమావేశంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానం చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రూ. 69,515 కోట్లకు పెంచినట్లు వివరించారు. అలాగే ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ. 800 కోట్ల కేటాయించినట్లు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంట బీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే 50 కిలోల బస్తా డీఏపీ.. రూ.1,350కి రైతులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు.డీఏపీ ఎరువుల సబ్సీడీకి అదనంగా రూ.3,850 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

అలసత్వం వహిస్తే సహించేది లేదు

ప్రతి విద్యార్థిపై శ్రద్ధ తీసుకోవాలి - మంత్రి పొన్నం ప్రభాకర్ - తరచుగా గురుకుల పాఠశాలల హాస్టల్ లు తనీఖీలు చేయాలి

వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థికి అడ్మిషన్ తో పాటే యూనిఫామ్, మెటీరియల్ పంపిణీ

ఆర్థికాభివృద్ధి కోసం ఫెడరేషన్లు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి - విశ్వకర్మ పథకం లబ్ధిదారులను గుర్తించాలి

బీసీ సంక్షేమ శాఖ రివ్యూ జూమ్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : ప్రతి విద్యార్థి అభివృద్ధే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి పిల్లలు బాగుండాలి అందరూ బాధ్యతాయుతంగా పని చేయాలి అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులకు మౌలిక వసతుల్లో, భోజనం విషయంలో అలసత్వం వహించ్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ, కమిషనర్, ఎంజెపి గురుకుల సొసైటీ కార్యదర్శి, ఆర్ సిఓ, ప్రిన్సిపల్స్, జిల్లా అధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు సూచనలు చేశారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులు గురుకుల లో చేరే నాటికే వారికి ఇవ్వాల్సిన యూనిఫామ్, ట్రంక్ పెట్టే, బెడ్డింగ్ మెటీరియల్ అన్నీ సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రతి విద్యార్థి పై శ్రద్ద తీసుకోవాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆయన సూచించారు. దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన బీసీ సంక్షేమ శాఖ ను ఏడాది కాలంగా చక్కదిద్దే ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న అధికారులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా స్మార్ట్ వర్క్ చేస్తూ బాధ్యతాయుతంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే తమ కుటుంబ సభ్యుడిగా భావించి తన దృష్టికి తీసుకురావాలని, తమకు కేటాయించిన పని విషయంలో అలసత్వం వహిస్తే మాత్రం సహించబోనని హెచ్చరించారు.విద్యార్థుల భవిత బాగుండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని, ఎన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నా కొన్ని అవాంచనీయ సంఘటనలు జరగడం మనసును కలిచివేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మౌలిక భోజన సదుపాయాల కల్పనలో రాజీ పడవద్దని, మార్చిన మెనూ ప్రకారం భోజనం తప్పని సరిగా అందించాలని, ఆర్ సిఓలు, జిల్లా అధికారులు తరచుగా తనీఖీలు చేయాలని ఆయన సూచించారు. గురుకుల, హాస్టల్ విద్యార్థులకు పరీక్ష సమయంలో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలని, మెరుగైన ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయడంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి ఉద్భోదించారు.

జాతీయ రోడ్డు భద్రత మాసం లో భాగంగా అన్ని గురుకులాల్లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. కామన్ డైట్ లో భాగంగా మార్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని, అందుకు కావల్సిన వంట సామాను, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. క్వాలిటీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, తరచుగా తనీఖీలు చేయాలని ఆయన సూచించారు. ఈ మూడు నెలలు చాలా ముఖ్యమని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అద్దెభవనాల్లో ఉన్న విద్యా సంస్థలో చిన్నచిన్న మరమత్తులు ఉంటే చేయించమని భవనాల యజమానులను అడగాలని, ఇటీవలే వారికి అద్దె బకాయిలు సగం వరకు చెల్లించామని మంత్రి గుర్తు చేశారు. ఎవ్వరైనా విద్యార్థులకు కావల్సిన మౌలిక సదుపాయలు కల్పించకపోతే వేరే భవనాలను చూడాలన్నారు. సంక్రాంతి పండుగ లోగా సమస్యలు ఉన్న భవనాలను ఖాళీ చేసి కొత్త భవనంలోకి మార్చాలని ఆయన సూచించారు. అద్దె భవనాల నుంచి సొంత భవనాలు కల్పించడానికి వీలుగా ప్రభుత్వ స్థలాలను పరిశీలించాలన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల భవితే ప్రభుత్వానికి ముఖ్యమని ఆయన అన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉన్నత విద్యాప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఆహార పదార్థాల కొనుగోలు, నిల్వ, నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యం, చదువు తదితర అంశాలపై ప్రతినెలా నివేదిక ఇవ్వాలన్నారు. అన్నీ ఫెడరేషన్లు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.. బిసీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపు జరిగిందన్నారు. బీసీలను ఆర్థికంగా బలోపేతం చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఫెడరేషన్స్ ఆధ్వర్యంలో బిసీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. టాడీ టాపర్స్ కోసం రూపొందించిన కాటమయ్య కిట్ ఇప్పటివరకు పదివేల మందికి అందించామని, మరో పదివేల మందికి అందించడానికి సిద్ధంగా ఉన్నామని, అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. నాయి బ్రహ్మణ, రజక ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత కరెంటు పథకం యధావిధిగా కొనసాగుతుందని, ఎవ్వరికీ అసౌకర్యం కలుగకుండా విద్యుత్ శాఖకు లేఖ రాయాలని మంత్రి సెక్రెటరీ సూచించారు.

విశ్వకర్మ పథకం లబ్ధిదారులను గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ ద్వారా కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించే విశ్వకర్మ పథకం గురించి అందరికీ అవగాహన కల్పించాలని, ప్రతి జిల్లా నుంచి 35వేల మంది లబ్ధిదారులను గుర్తించాలని మంత్రి సూచించారు. ఇప్పటి వరకు 33వేల దరఖాస్తులు చేయించిన నల్లగొండ జిల్లా అధికారిని అభినందించారు. మిగతా జిల్లాల అధికారులు త్వరగా లబ్ధిదారులను గుర్తించాలి. ఈ పథకంపై అవగాహన కల్పించడంలో వెనుకబడిన వారికి ఒక ఇంక్రిమెంట్ కట్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు, సంయుక్త కార్యదర్శి తిరుపతి, మద్దిలేటీ, ఇతర ఉన్నతాధికారులు, ఆర్ సిఓలు, ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గసికంటి రాజు

రుద్రంగి, జనవరి 01, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గసికంటి రాజు (నవతెలంగాణ), ఉపాధ్యక్షుడిగా ఎల్లాల సర్సారెడ్డి (ప్రజాకలం), ప్రదాన కార్యదర్శిగా పీసరి కిషన్ (దిశ), కోశాధికారిగా కత్తి రాజు (మైత్రి, సిటీన్యూస్), సహాయ కార్యదర్శి అంబాటి శ్రీనివాస్ (ప్రజాపక్షం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా అధ్యక్షుడు గసికంటి రాజు మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మా ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని, అలాగే విలేకరుల సమస్యలకు పరిష్కరించేదిశగా పని చేస్తానన్నారు. నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ తిరుపతి (ప్రజాసాక్షి), దెగావత్ తిరుపతి (తెలంగాణ కిరణం), నేరెళ్ళ శేఖర్ (ఐఎన్డీ న్యూస్ ఛానల్) పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రుద్రంగి, జనవరి 01, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం ఉదయాన్నే ఆలయాలను సందర్శించి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం కలసి రావాలని మొక్కుకున్నారు. యువత, చిన్నారులు పుర వీధులు తిరుగుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్ల ముందు మహిళలు, యువతులు రంగవల్లులను వేశారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ కు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

ఎండపల్లి, జనవరి 01 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు బుధవారం రోజున ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఎలేటి కృష్ణారెడ్డి రాజరాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మారం జగన్మోహన్ రెడ్డి ఎండి రియాజ్ గాదం భాస్కర్ దుర్గం కృష్ణ చొప్పదండి సురేందర్ బూరగడ్డ మౌనిక రాజశేఖర్ బిఆర్ఎస్ నాయకులు కలసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ తెలిపారు.

మల్లికార్జున స్వామి ఉండి లెక్కింపు

గొల్లపెల్లి జనవరి 01ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో శ్రీ మల్లిఖార్జున స్వామి ఉండి లెక్కింపు బుధవారం జరుగగా ఉండి ఆదాయం 21,44,891 రూపాయలు రాగా 820 మిల్లి గ్రాముల మిశ్రమ బంగారం ,905 గ్రాముల 200 మిల్లి గ్రాముల వెండి,టికెట్ల ద్వారా 5,01,060 రూపాయల ఆదాయం వచిన్నట్టు ఆలయ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాదాయ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎమ్. రాజమౌళి ఈఓ .విక్రమ్ పొండర్ ట్రస్టీ కె.శాంతయ్య అర్చకులు రాజేందర్ ఏ.ఎం. సి చెర్మెన్ బీమా సంతోష్ పోలీసు సిబ్బంది టి.జి.బి బ్యాంక్ ఉద్యోగులు శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు దేవాలయ సిబ్బంది భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మాదిగ వర్గీకరణకు బీసీ నిరుద్యోగ కళాకారుల మద్దతు

పెద్దపల్లి,జనవరి 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మాదిగ ఉపకులాల వర్గీకరణకు తెలంగాణ ఉధ్యమ నిరుద్యోగ బీసీ కళాకారుల సంఘం మద్దతు తెలిపింది. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు దరువు వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమంలో పాల్గొన్న కళాకారుళను బీఆర్ఎస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని,వారికి సంబందించిన 550మందికి ఉద్యోగాలు ఇచ్చి,నిజమైన కళాకారులకు ముంచిందని ఆరోపించారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వర్గీకరణకు మద్దతు

వెయ్యి గొంతులు..లక్ష డప్పుల పేరుతో జనవరి 27న హైద్రాబాదులో మందక్రిష్ణ మాదిగ చేపట్టిన మహా ప్రదర్శనకు దళితులు పెద్ద ఎత్తున తరలిరావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు.భారత ప్రధాని నరేంద్రమోదీ సైతం వర్గీకరణకు మద్దతుగా నిలవడం గొప్ప విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను అమలు పరిచి తన నిజాయతిని చాటుకోవాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ నిరుద్యోగ కళాకారులు నకిరెకంటి కిరణ్,పూసాల రమాణాచారి,నిట్టూరి స్వరూప,కలవేన రాణి,దబ్బెట పుష్పలత,ఎమ్మార్పిన్ నాయకులు ఇంజం వెంకటస్వామి,మంథని చందు, రేణుగుంట సాగర్,దాసరి కిషన్,పల్లె బాపు,కాసిపేట రాజయ్య, దశరథం,సైనీష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య ఉంటూ వార్డు

అభివృద్ధికి కృషి చేస్తా

- ఘనంగా కౌన్సిలర్ సుబాష్ రావు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి,జనవరి01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజల మధ్య ఉంటూ వార్డు సమస్యల తోపాటు అభివృద్ధికి కృషి చేస్తానని 28 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తూముల సుభాష్ రావు అన్నారు.సుభాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుదవారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలో వార్డు ప్రజలు,కాంగ్రెస్ నాయకులు సుభాష్ జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు.సుభాష్ చే జన్మదిన కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు.ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సుభాష్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణా రావు సహకారంతో వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.తన హయాంలో వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైన్లు,మౌళిక సదుపాయాల పనులు చేపట్టడం జరిగిందన్నారు.వార్డును పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.ఇంత కాలంగా తనపై అభిమానం చూపుతున్న వార్డు ప్రజలకు సుభాష్ రావు కృతజ్ఞతలు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మపురి లో రోడ్డు ప్రమాదం ఒకరు అక్కడికక్కడే మృతి

- కూస భాగ్యమ్మను 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు చికిత్స పొందుతూ మృతి
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై పి ఉదయ్ కుమార్

ఎండపల్లి, ధర్మపురి డిసెంబర్ 01 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా తేదీ 01.01.2025 రోజున తెల్లవారుజామున సుమారు 02 : 25 గంటల ప్రాంతంలో ఎస్ఆర్ఆర్ గార్డెన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యులు అయినా కూస చంద్రయ్య తండ్రి రాజయ్య వయస్సు 60 సంవత్సరాలు కులము మాల గ్రామం రామయ్యపల్లి మరియు కూస భాగ్యమ్మ భర్త చంద్రయ్య కులము మాల రామయపల్లి అనువారు నూతన సంవత్సర%శ% సందర్భంగా రాత్రివేళ ధర్మపురి లోని చర్చి లో ప్రార్థన ముగించుకొని తిరిగి వారి ఇంటికి రామాయపల్లికి వెళుచుండగా ఎస్ఆర్ఆర్ ఫంక్షనల్ వద్ద వారికి ఎదురుగా వస్తున్న కారు వాహనం బి నంబర్ ఏపీ 01 హెచ్ 1388 అందులోని డ్రైవర్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా వాహనం నడుపుతూ కూస చంద్రయ్య మరియు భాగ్యమ్మ వెళుతున్న టీవీఎస్ ఎక్సెల్ నీ నంబర్ %ూ% 02 ఈబి 3840 నీ ఢీకొన్నాడు. కారు టీవీఎస్ ఎక్సెల్ ను బండిని ఢీకొనగా కూస చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు కూస భాగ్యమ్మను 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి జగిత్యాలకు తరలించగా ఈరోజు ఉదయం 6 : 30 నిమిషాలకు చికిత్స పొందుతూ మృతి చెందింది. డ్రైవర్ వివరాలు తెలుసుకోగా నూలుకొండ అన్నమాన్ గ్రామం మంచిర్యాల మృతుడి కోడలు అయినా కూస సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపారు.

లీగల్ అడ్వైజర్ గా న్యాయవాది నియమాకం



మెట్ పల్లి ప్రతినిధి జనవరి 01(ప్రజా కలం) గాయత్రి బ్యాంక్ లీగల్ అడ్వైజర్ గా ప్రముఖ న్యాయవాది కాజీపేట ప్రవంతి నియామకం అయ్యారు. దీనికి సంబంధించి బుధవారం జగిత్యాల జిల్లా జనరల్ మేనేజర్ ఉత్తర్వులను సంబంధిత న్యాయవాదికి అందించారు. బ్యాంక్ ప్యానల్ నిబంధనల ప్రకారం న్యాయవాది బ్యాంక్ కి సేవలు అందించాల్సి ఉంటుందని, ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రవంతి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం బ్యాంక్ కి న్యాయ సేవలు, సలహాలు అందిస్తానని అన్నారు. నియామకం పట్ల బార్ అసోసియేషన్ కి చెందిన పలువురు న్యాయవాదులు ఆమెకు అభినందనలు తెలిపారు.

అయ్యప్ప ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 01 (ప్రజా కలం) పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని అయ్యప్ప స్వామికి చక్కరభిషేకం అనంతరం జల భిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.ఈ అభిషేకానికి ప్రత్యేకపూజలు ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డి. ప్రవీణ్ గురు స్వామి కల్వకుంట్ల సుజిత్ రావు స్వామి ,ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, గంగుల వివేక్ స్వామి, మంత్రి అంజయ్య స్వామి,కోట బుచ్చి, రాము అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి

- జాతీయ జాయింట్ సెక్రటరీ గా డా.జోగేంద్ర

పెద్దపల్లి,జనవరి 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జాతీయ మానవహక్కుల అవినీతి వ్యతిరేక మరియు నేర వ్యతిరేక జాతీయ జాయింట్ సెక్రటరీ గా సుల్తానాబాద్ పూసలకు చెందిన డా.కనుకుంట్ల జోగేంద్ర ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డా.కె.జ్యోతిశ్వర రెడ్డి బుదవారం ఉత్తర్వులు జారీ చేశారు.మానవ హక్కుల విషయంలో ప్రజలకు అండగా నిలుస్తూ హక్కులకు ఎక్కడ భంగం కల్గకుండా పనిచేయాలని సూచించారు.జాతీయ జాయింట్ సెక్రటరీ గా నియామకమైన డా.కనుకుంట్ల జోగేంద్ర మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామన్నారు.తనపై నమ్మకంతో నియమించిన జాతీయ అధ్యక్షులు డా.కె.జ్యోతిశ్వర రెడ్డి కి జోగేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాకలం

గురువారం, జనవరి 2, 2025

కేసీఆర్ ఇక దూరమేనా

దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసే అంశానికి పరిమితమై ఒక రోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించినా కేసీఆర్ గైర్హాజరు కావడం రాజకీయ చర్చకు దారి తీసింది. విమర్శలు, ప్రతివిమర్శలకు తావు లేని తీరులో జరిగిన ఈ సమావేశాలకు ఆయన డుమ్మా కొట్టడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలోనే హాట్ టాపిక్ అయింది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా పనిచేయడంతో పాటు ఆయన హయాంలోనే తెలంగాణ ఏర్పడినా ఇప్పుడు సంతాప తీర్మానంపై జరిగే చర్చలో ఆయన పాలుపంచుకోకపోవడంతో కేసీఆర్ చిత్తశుద్ధి ఇదేనా అనే ప్రశ్నలూ ఉత్పన్నమయ్యాయి.అయితే, కేసీఆర్‌కు ఈ సభ ఏం గౌరవం ఇచ్చిందా అంటూ ఎమ్మెల్యే హరీశ్ రావు కామెంట్ చేయడం వెనుక 'కేసీఆర్ ఇక సభకు ఎప్పటికీ రారు' అనే సంకేతాన్ని ఇచ్చారనే మాటలు వినిపిస్తున్నాయి. మన్మోహన్ సింగ్ మరణవార్త తెలిసిన వెంటనే సంతాప సందేశంలో ఆయన కృషిని కొనియాడిన కేసీఆర్, జరిగిన అంత్యక్రియలకు హాజరు కాకుండా కేటీఆర్‌ను పంపడం, కనీసం అసెంబ్లీలో జరిగే చర్చకైనా ఆయన హాజరు కాకపోవడం, ఈ సభ ఏం గౌరవం ఇచ్చిందంటూ హరీశ్ రావు కామెంట్ చేయడం, వీటన్నింటితో కేసీఆర్ ఈ సభకు హాజరయ్యే ఉద్దేశం లేదనే అంశాన్ని పరోక్షంగా చెప్పినట్లయిందనే మాటలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నుంచే వినిపిస్తున్నాయి. సభకు హాజరై ఉండి ఉంటే బాగుండేదని, అలా హాజరు కాకపోవడం ద్వారా విమర్శలకు తావు ఇచ్చినట్లయిందని, రాజకీయంగా బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల మధ్యే జరుగుతున్నాయి.మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానంపై చర్చలో భాగంగా కేసీఆర్ గురించి హరీశ్ రావు మాట్లాడుతూ ఉన్న సందర్భంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని నిర్దిష్ట అంశానికే పరిమితం కావాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పీకర్ వివరణ ఇస్తూ సంతాప తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొనాల్సిందిగా స్వయంగా తానే కేసీఆర్‌కు ఫోన్ చేసి రిక్వెస్ట్ చేశానని అని సభకు తెలియజేశారు హరీశ్ రావు స్పందించి "ఆ విషయంలో మేం కూడా చాలా మాట్లాడాల్సి వస్తుంది.. ఈ సభ కేసీఆర్‌కు ఏం గౌరవం ఇచ్చింది? సభలో కేసీఆర్ మాట్లాడాలనే అనుకుంటున్నారు కానీ ఈ సభ ఒక సభ లాగా నడుస్తలేదు. పీఏసీ (పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ) చైర్మన్ నియామకం విషయంలో ఇష్టమొచ్చినట్లు నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్‌కు గౌరవం ఇచ్చి ఆయనను అడిగి నిర్ణయం తీసుకున్నారా? పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న విషయంలో కేసీఆర్‌ను అడిగి నిర్ణయం తీసుకున్నారా?" అంటూ కామెంట్ చేశారు.మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసే తీర్మానంపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడిన మాటల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర గురించి ఎక్కువగా ప్రస్తావించడాన్ని ఇతర పార్టీల సభ్యులూ గమనించారు. రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ నాన్చివేత ధోరణి అవలంబించిందని, ఆలస్యం అవుతుండడంతో కేసీఆర్ ఒత్తిడి చేశారని, రాజీనామాలు కూడా చేయాల్సి వచ్చిందని, లాంటి మాటలతో బీఆర్ఎస్ ఈ సమావేశాలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేసిందనే అభిప్రాయమూ కొద్దిమంది ఎమ్మెల్యేలలో వ్యక్తమైంది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లోమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఢిల్లీలో జరిగిన అంత్యక్రియలకు వెళ్ళకపోగా కనీనం అసెంబ్లీలోనైనా చర్చలో పాల్గొనకపోవడం వివాదాస్పదమైంది. మన్మోహన్ సింగ్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన యూపీఏ పట్ల ఆయనకు ఉన్న కృతజ్ఞత. చిత్తశుద్ధి ఇదేనా అనే మాటలూ గులాబీ ఎమ్మెల్యేల నుంచి వ్యక్తమయ్యాయి. ఇప్పుడు సభకు గైర్హాజరు కావడం బాధ్యతా రాహిత్యమే కాక నిర్లక్ష్యం కూడా అనే గుసగుసలూ ఆ పార్టీ నేతల నుంచే వినిపించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, వేలెత్తి చూపడం లాంటివి సంతాప తీర్మానాలపై జరిగే చర్చ సందర్భంగా ఉండవని తెలిసినా ఎందుకు రాలేదనేది కీలకంగా మారింది.ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన కామెంట్లలోని 'గౌరవం' అనే పదానికి అర్థమేంటి అనే చర్చ మొదలైంది. గౌరవం లేనందుకే సభకు రాలేదు అని సమర్థించుకోవడంతో ఇకపైన ఎప్పటికీ సభకు కేసీఆర్ హాజరయ్యే ఉద్దేశం లేదా? ఈ విషయాన్ని హరీశ్ రావు తన కామెంట్ల ద్వారా చెప్పకనే చెప్పారా? హఠాత్తుగా ఈ టాపిక్‌ను ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చింది? సంతాపం తెలియజేయడానికి గౌరవానికి ఉన్న సంబంధమేంటి? తెలంగాణ వచ్చిన మన్మోహన్ సింగ్ హయాంలోనే అని చెప్తూనే సంతాప తీర్మానంపై చర్చలో ఎందుకు పాల్గొనలేదు? సీనియర్ సభ్యుడు, మాజీ సీఎం మాత్రమే కాకుండా ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగానూ ఉండి గైర్హాజరు కావడంలోని ఆంతర్యమేంటి?.. ఇలాంటివన్నీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చర్చించుకుంటున్నారు.హాజరవుతానంటూ కొద్దిమంది సీనియర్ ఎమ్మెల్యేలకు పరోక్షంగా కేసీఆర్ సంకేతం ఇవ్వడంతో కచ్చితంగా వస్తారనే అభిప్రాయంతో ఉన్నారు. హాజరుకాకపోతే పార్టీకి నష్టం కలుగుతుందని, విమర్శలకు ఆస్కారం ఇచ్చినట్లవుతుందని, రాకపోవడం తప్పవుతుందని లాంటి మాటలూ వినిపించాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య జరిగిన అంతర్గత చర్చలు వారికి కేసీఆర్ వ్యవహారశైలిపై ఉన్న అసంతృప్తికి నిదర్శనంగా మారాయి.

పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నిక

గొల్లపెల్లి జనవరి 01 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని లొత్తునూర్ గ్రామంలో బుధవారం రోజున నూతన సంవత్సరం సందర్భంగా పద్మశాలి సేవా సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా సామల చిన్నగంగారాం, ఉపాధ్యక్షులుగా కొప్పు గంగాధర్, కోశాధికారిగా కొప్పు గంగాధర్ లను పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికున్నారు ఈ కార్యక్రమంలో కొండబత్తిని రాజు,కొప్పు తిరుపతి,కొప్పు సత్తయ్య,రాజేశం,గంగారాం,నాగయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప సామూహిక పడిపూజ మహోత్సవం

- హాజరైన ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

గొల్లపెల్లి జనవరి 01 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని చిల్వాకోడూర్ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక మహాపడిపూజ బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై పడిపూజలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు విప్ ని ఘనంగా సన్మానించారు సామూహిక పడిపూజలో గణపతి, గౌరీదేవి, షణ్ముక, అయ్యప్పస్వామికి పూజలు చేశారు. అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి ఎమ్మెల్యే, దీక్షస్వాములు పూలు, పండ్లు, పంచామతాభిషేకం, పేటతుల్లి ఘనంగా నిర్వహించారు మహిళలచే కుంకుమార్చన పూజలు చేశారు. మండలంలోని అయ్యప్ప భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప స్వాములు పాడిన పాటలు, పేటతుల్లి ఆటలు ఆకట్టుకున్నాయి. జగిత్యాల రిటైర్డ్ ఏఎస్పై మల్లయ్య వేసిన నసింహస్వామి వేషాదారణ, పోతలింగన్న సత్యాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కంచి కిషన్ ఆర్కెస్ట్రా నంగీత విభావరి పాటలు హోరెత్తాయి. ప్రభుత్వ విప్ స్వాములకు బిక్ష, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నీలం దశరథ రెడ్డి కట్ట సత్యనారాయణ గందె వేణు గంధం పరంధాములు అల్లాడి వెంకన్న ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి, ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, గురుస్వామి తాండ్ర లక్ష్మణ్‌గౌడ్, బొమ్మెన కుమార్, తొట్ల లక్ష్మీరాజం, గోపి, వెంకన్న, గాయకులు కిష్టంపేట రమేశ్‌రెడ్డి, కచ్చు కొమురయ్య నరేందర్ ముక్త మణి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హరిహర దేవాలయంలో అఖండ శరణు ఘోష - ఏకాహం..

గోదావరిఖని, జనవరి 01 : (ప్రజా కలం ప్రతినిధి) జ్యోతి నగర్, ఎన్టిపిసి టౌన్ షిప్ లోని శ్రీహరిహర దేవాలయం ఆవరణలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఉదయం 8 గంటల నుండి శ్రీఅయ్యప్ప స్వామి అఖండ శరణు ఘోష కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ ప్రారంభించారు. ఇందులో అఖండ కర్పూర హారతి తో పాటు స్వామివారి కి పుష్పాభిషేకం, 12 గంటల కర్పూర హారతి నీరాజనం (ఏకాహం) చేయడం జరిగింది. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిలకలయ్య ఆలయ గురుస్వామి ప్రభాకర్, గురుస్వామి, గౌతమి నగర్ శ్రీఅయ్యప్ప దేవాలయం గురుస్వామి అనుమ భద్రయ్య, గోదావరిఖని అయ్యప్ప ఆలయ హనుమంతరావు, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యవర్గ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, తుమ్మ సురేష్ కుమార్, శ్రీనివాస్, సమ్మయ్య లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పి. సంపత్ రావు, గిరి, యార రాము,భరత్ స్వామి, చెంద్రశేఖర్ స్వామి, రామాకాంత్,శ్రీనివాస్, సమ్మయ్య తో పాటు హరి హర దేవాలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో నూతన సంవత్సర వేడుకలు..

గోదావరిఖని, జనవరి 01: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆడిటోరియం లో బుధవారం 2025 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్, కోశాధికారి గడ్డం శ్యామ్ కుమార్ క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్, పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ... సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో సమిష్టిగా ముందుకు సాగుతూ మరింత ప్రగతిని సాధించాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు అల్లంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, జక్కుల మారుతి, సీనియర్ జర్నలిస్టులు కోల లక్ష్మణ్, మాదాసు రామ్మూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, దయానంద్ గాంధీ, తగరపు శంకర్, పాలకుర్తి విజయ్ కుమార్, ఇజ్జగిరి శ్యామ్, కెఎస్ వాసు, బైరం సతీష్, మామిడి సత్యనారాయణ, దబ్బెట శంకర్, సివిఆర్ కుమార్, మూల శంకర్, రాజ్ కుమార్, మాటేటి శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, నీల శ్రీనివాస్, అసినిపర్తి శ్రీనివాస్, రంగు తిరుపతి, సందుపట్ల తిరుపతి రెడ్డి, రాందేని సదానందం, కంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు యస్ యల్ పి ఉత్తర్వులు జారీ

- జనరల్ మేనేజర్ లలిత్ కుమార్

గోదావరిఖని, జనవరి 01: (ప్రజా కలం ప్రతినిధి)

నూతన సంవత్సరం సందర్భంగా రామగుండం ఏరియా-1లో వివిధ గనులు.. డిపార్ట్మెంట్స్ లలో పదోన్నతి పొందిన ఉద్యోగులకు యస్ యల్ పి ఉత్తర్వులను ఆర్టీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ బుధవారం ఇచ్చారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఆర్జి-1 ఏరియాలో సీనియారిటీ ప్రతిపాదికన ఉన్న ఉద్యోగులకు సర్వీస్ లింక్ ప్రమోషన్ (యస్.యల్.పి) ఆర్డర్స్ ఇచ్చారు. ఇందులో జిడికే 1 అండ్ 3 గనులకు సంబంధించి 29 మందికి, జిడికే 2 అండ్ 2ఏ గనులకు సంబంధించి 56 మందికి, జిడికే. 11వ గనిలో 54 మందికి, జిడికే. 5ఓసిలో 17 మందికి, ఏరియా వర్క్ షాప్ లో 17 మందికి, వివిధ డిపార్ట్మెంట్లలో 11 మందికి మొత్తం 182 మందికి ఇచ్చామని జీఎం పేర్కొన్నారు. యస్.యల్.పి. పొందిన ఉద్యోగులకు అభినందనలు.. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, యస్.ఓ.టు జీఎం గోపాల్సంగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్రావు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్రెడ్డి, గనుల మేనేజర్స్, సంక్షేమాదికారులు, యునియన్ నాయకులు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

300 కోట్లతో రామగుండం నియోజకవర్గాన్ని

అభివృద్ధి చేస్తున్నాం

- ఏ ఒక్కరైతుకు అన్యాయం జరగనివ్వం
- అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నా బీఆర్ఎస్ నేతలు
- విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని, జనవరి 01 : (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం పారిశ్రామిక ప్రాంతం, నియోజకవర్గాన్ని సుమారు 300 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నామని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని, అందరికీ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే 25 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామన్నారు. అలాగే ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు 500 బోనస్ కూడా ఇచ్చామన్నారు. ఇదంతా చేస్తూ ఉంటే సిగ్గు, మానం, బుద్ధి లేకుండా ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు అనడం విడ్డూరంగా అనిపిస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పనిని పారదర్శకతతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. దావోస్ కు వెళ్ళి కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు. విద్యాశాఖ విషయంలో పిల్లలకు 40 శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామన్నారు. కొత్త బిల్డింగ్ లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పనులు చేస్తున్నామన్నారు. ఓవైపు అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నేతలకు కళ్ళు కనబడడం లేదని.. చెవులు వినబడడం లేదా.. అని ప్రశ్నించారు. కోల్ బెల్ట్ ప్రాంతాన్ని స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఆత్రుత పడుతుంటే మరోవైపు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ.. ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రామగుండంలో త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పెద్దల్లి తేజస్విని ప్రకాష్, బాల రాజ్ కుమార్, ముస్తఫా, ఘనముక్కుల తిరుపతి, నాయకులు కాల్వ లింగస్వామి, రవి, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, గడ్డం శ్రీను, శ్రీశైలం, కొలిపాక సుజాత, జాలి రాజమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సీపీ శ్రీనివాస్ ను కలిసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

గోదావరిఖని, జనవరి 01: (ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సింగరేణి బంగ్లాస్ ఏరియాలో ఉన్న పోలీస్ కమిషనర్ ను కలిసి పారిశ్రామిక ప్రాంతంలో కాసేపు శాంతి భద్రతల పరిస్థితుల గురించి ప్రస్తావించారు. కోల్ బెల్ట్ లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు తీసుకునే చర్యల గురించి చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కల్పించేందుకు తగిన కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. కార్పొరేటర్ ముస్తఫా, నాయకులు కాల్వ లింగస్వామి, ఫక్రుద్దీన్, పాతపెల్లి రవికుమార్, యుగేందర్ తదితరులున్నారు.

నూతన బాధ్యులకు ఎమ్మెల్సీ సత్కారం

జగిత్యాల:జనవరి 01(ప్రజా కలం జిల్లా ప్రతినిధి) మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న అధ్యక్షుడు బర్ల లక్ష్మన్, ఉపాధ్యక్షుడు తాండ్ర సుమన్, జనరల్ సెక్రటరీ లంక శ్రీకాంత్ లకు జగిత్యాలలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమిష్టి కృషితో కార్మికుల హక్కులను సాధించుకోవాలని సమస్యలను పరిష్కరించుకోవడానికి కార్మికులంతా ఏకతాటిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన అధ్యక్షులు బర్ల సాయన్న, బర్ల దివాకర్, బర్ల ప్రదీప్, బర్ల సంతోశ్, ఎర్ర ఆశయ్య, బర్ల అక్షయ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు,వెయ్యి గొంతులతో భారీ ప్రదర్శన

హక్కుల కోసం మొదటిసారి డప్పులు కొడుతున్నం - మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలి
ప్రజా గాయకుడు రామంచ భరత్ - ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టబడి ఉండాలి
ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ

కాల్వశ్రీరాంపూర్,జనవరి 01:(ప్రజాకలం ప్రతినిధి)ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టబడి ఉండాలని,వేల గొంతుకలు,లక్ష డప్పుల కార్యక్రమానికి ప్రతి ఇంటికి ఒక డప్పుతో స్వచ్ఛందంగా తరలిరావాలని ప్రజా గాయకుడు,కళాకారుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రామంచ భరత్,ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి పిలుపునిచ్చారు.బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ అధ్యక్షతన కళాకారుల సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజా గాయకుడు, కళాకారుల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రామంచ భరత్,ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ.ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు,వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్న నేతృత్వంలో ఫిబ్రవరి 7 తారీకు నాడు జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని,వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలన్నారు.దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలుపుతున్నాయని.ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందని అన్నారు.అన్ని ఉద్యమాల్లో,రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని అన్నారు.ఎన్నో మంచి చెడులలో,ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని,ఇప్పుడు మొట్టమొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామన్నారు.జనవరి 7 నుండి ఫిబ్రవరి 7 వరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు.ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కవాతు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు,మాదిగ మేధావులు,ఉద్యోగులైన జాతి బిడ్డలను గౌరవించుకుంటూ వారిని సన్మానం చేస్తానని అన్నారు.అలాగే అమరులైన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో బలమైన ఆకాంక్షను తెలియజేసేందుకు మొదటిసారి తమ హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నట్లు తెలిపారు.అందుకోసం ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పరిధిలోని మాదిగలు,మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని తెలిపారు.

వెయ్యి గొంతులు,లక్ష డప్పుల మహాకళా ప్రదర్శన కమిటీ ఎన్నిక

వెయ్యి గొంతులు,లక్ష డప్పుల మహాకళా ప్రదర్శన కాల్వశ్రీరాంపూర్ మండల కమిటీ అధ్యక్షులుగా బర్ల తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా కన్నూరి రాజయ్య,ఉపాధ్యక్షులుగా అంబాల సతీష్,కోశాధికారిగా బొల్లి మహేందర్,సహాయ కార్యదర్శి మీసాల కుమార్,కార్యవర్గ సభ్యులు బోల్లి స్వామి,పాల శంకర్,ఎండి రజాక్,రాచర్ల రాజు,మొగిలి తిరుపతి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామంచ భరత్,ఇంజం వెంకటస్వామి తో పాటు మాజీ జెడ్పిటిసి,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాల రాజేశం,మండల కన్వీనర్ జూపాక ఉమామహేశ్వర్,మాజీ ఎంపీటీసీ తుండ్ల రాజయ్య,మాస్టి సంఘం జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుల్లూరి సాగర్,అంబాల సతీష్,వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వేడుకలకు హాజరైన ప్రముఖ ఐ టి సీ కాంట్రాక్టర్ పాకాల. దుర్గా ప్రసాద్
భద్రాచలం ఆర్టీఓ సంఘం వెంకట పుల్లయ్య

ప్రజాకలం ప్రతినిధి బూర్గంపహాడ్ జనవరి 01

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా

వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర వేడుకలు క్లబ్ అధ్యక్షులు చెన్నం హనుమంతరావు, సెక్రటరీ యడారి శివ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నూతన సంవత్సర వేడుకలో భాగంగా ముఖ్య అతిథులుగా ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్,భద్రాచలం ఆర్టీఓ సంఘం వెంకట పుల్లయ్య,బి ఆర్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్ సాని కొమ్ము శంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి మీడియా మిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరం అందరికీ వెలుగును పంచాలని అందరూ ఆనందంగా జీవించాలని సమాజం లో మీడియా మిత్రుల బాధ్యత ఎంతో ప్రశంసనీయం అని, సమాజ హితమే మనందరి బాధ్యత అని గుర్తు చేస్తూ మాట్లాడడం జరిగింది. ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సెక్రెటరీ మరియు సభ్యులు అందరూ కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమం అనంతరం అందరికీ ఐటిసి డైరీలు మరియు స్వీట్ బాక్సు ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, రాజు వంశీ రాజేష్ రెడ్డి రవికుమార్ రాజశేఖర్ రెడ్డి నవీన్ పొగాకు లక్ష్మణ్ సుధీర్ సాయి కౌశిక్ జీవన్ కుమార్ నవీన్ రాము రాజేష్ భరత్ కుమార్ లక్ష్మణ్ కుమార్ దుర్గా కార్తీక్ రామకృష్ణ సత్య నారాయణ పాషా సందీప్ తదితరులు పాల్గొన్నారు..

శ్రీ సాయి మందిరంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం జనవరి 01:భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలోజనవరి 1 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం బాబాకు పాలతో అభిషేకం అనంతరం పూలతో ప్రత్యేక అలంకరణ చేసి స్వర్ణ ఆభరణాలతో అలంకరింపజేశారు. ఉంగరాల సాయిదీప్ పుట్టినరోజు పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు జనవరి 1న అన్నదానం పూల అలంకరణ ఏర్పాటు చేస్తున్నారు.మధ్యాహ్నం స్వామికి హారతి అనంతరం అన్నదానం చేయించిన దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

హనుమకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు

హనుమకొండ జనవరి 1 ప్రజా కలం ప్రతినిధి ప్రమాద రహిత డ్రైవింగ్ లక్ష్యంగా ప్రతి డ్రైవర్ పనిచేయాలని వరంగల్ డి టీ ఓ జి వేణుగోపాల్ ఆర్టీసీ డ్రైవర్లకు పిలుపునిచ్చారు.హనుమకొండ ఆర్టీసీ డిపోలో బుధవారం డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో జాతీయ భద్రత మాసోత్సవ ప్రారంభ కార్యక్రమం జరిగింది.జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న జాతీయ భద్రత మాసోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ,సెల్ ఫోన్ మాట్లాడకుండా డ్రైవింగ్ చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. ప్రతి డ్రైవర్ సరైన ఆహారాన్ని తీసుకుంటూ,తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. కొన్ని సమయాలలో ప్రమాదాలను నివారించడానికి చాకచక్యంగా డ్రైవింగ్ చేయాల్సిన అవసరం ఉంటుందని అన్నారు.అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలను నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు రమేష్ రాథోడ్,కిషోర్,ఏఎంవీఐలు శ్రావ్య,ఉదయ్,ఆర్టీసీ సూపర్వైజర్లు నజియా సుల్తానా,వి చంద్రశేఖర్,ఆర్టీసీ డ్రైవర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నాగిరెడ్డిపేట్ జనవరి 1 ప్రజాకలం

2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. మండలం లోని తాండూర్ లో త్రిలింగేశ్వరాలయం పేరున తాను స్వయంగాముద్రించిన క్యాలెండర్ ను త్రిలింగ రామేశ్వరాలయం వద్దనే ఆవిష్కరించారు.అనంతరం భక్తులకు మరియు మండలం లో క్యాలెండర్లను పంపిణీ చేసినట్టు మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్

నాగిరెడ్డిపేట్,జనవరి01 ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి,యువ నాయకుడు కిషన్ రెడ్డి తీసుకు వచ్చి ఆంగ్ల నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. వారు బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలబొకే ఇచ్చి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని ప్రతి ఇంట నూతన సంవత్సరంలో సుఖ శాంతులు వెల్లివిరియాలని సంపద వృద్ధి కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారని వారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ సంవత్సర కాలంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లు వారు తెలిపారు.

లోక కళ్యాణార్థం పాదయాత్ర ద్వారా భద్రాచలం రాముని సన్నిధికి

నాగిరెడ్డిపేట్ జనవరి 01ప్రజాకలం

ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ భద్రాద్రి రామున్ని వేడుకుంటూ పాదయాత్ర చేస్తూ భద్రాచలం వరకు పాదయాత్ర చేస్తున్నామని పాదయాత్ర చేస్తున్న భక్తులు తెలిపారు. బుధవారం వారు పాదయాత్ర ద్వారా నాగిరెడ్డిపేట్ మండలం చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రభ తో మాట్లాడారు.తాము లోక కళ్యాణార్థం ప్రజలందరూ భద్రాద్రి రామచంద్రుని కృపాకటాక్షాలతో సుభిక్షంగా ఉండాలనే కోరుతూ ఈ పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. తాము సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం లోని దేగుల్ వాడి గ్రామము నుండి మంగళవారం బయలు దేరినట్టు తెలిపారు.తాము 12 మంది సభ్యులము ప్రతి రోజు 50 కిలోమీటర్ల దూరం వరకు పాదయాత్ర చేస్తామన్నారు.ఈ నెల 11 వరకు భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయానికి చేరుకుంటామని స్పష్టం చేశారు. అక్కడ ఆలయంలో లోక కళ్యాణార్థం ప్రత్యేకంగా పూజలు చేసిప్రజలందరినీ చల్లగా కాపాడాలని శ్రీరామ చంద్రున్ని వేడుకుంటామని తెలిపారు.ఈ పాదయాత్ర లో ఏ అంబదాస్, మోహన్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,దిలీప్ పటేల్,కార్తీక్ రెడ్డి, తరుణ్ పటేల్, శ్రీకాంత్ రెడ్డి, నర్సింహులు, ఎస్ నర్సింహులు, జగన్, శ్రీనివాస్ ఉన్నారు.

బీమా కోరేగావ్ యుద్ధ స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని స్థాపిద్దాం..

వి.సి.కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్
ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్

హనుమకొండ జనవరి 1 ప్రజా కలం ప్రతినిధి

వీరోచిత పోరాటం చేసిన భీమా కోరేగావ్ యుద్ధ చరిత్ర గురుంచి అవగాహన చేసుకొని కోరేగావ్ స్ఫూర్తితో, అంబేద్కర్ అందించిన ఓటు ఆయుధంతో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు పిలుపునిచ్చారు.207 వ శౌర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం కొత్తూరు కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన భీమా కోరేగావ్ యుద్ధం – చారిత్రక దృక్పథం పై నిర్వహించిన సదస్సు లో వారు పాల్గొని ప్రసంగించారు. చరిత్ర తెలుసుకున్న వారే చరిత్రను సృష్టించగలరని అంబేద్కర్ చెప్పినట్లు దేశ నిజమైన చరిత్రను, బహుజన వీరుల వీరోచిత చరిత్రను తెలుసుకున్న నాడే భారతదేశంలో బహుజన రాజ్యం స్థాపించగలమని అన్నారు. బహుజన వీరుడు శివాజీ మహారాజ్, వారి వారసత్వ రాజులను కుట్ర పూరితంగా హతమార్చిన పీష్వా రాజ్యంతో వీరోచిత పోరాటం చేసి విజయం సాధించిన చరిత్రను ఈ దేశ ప్రజలు తెలుకోవాలని అన్నారు. 1818 జనవరి 1 న సాధించిన ఈ విజయం రోజున దేశ ప్రజలు ప్రతి సంవత్సరం భీమా కోరేగావ్ వెళ్లి యుద్ధ వీరులకు నివాళులు అర్పిస్తారని, గత 200 ఏండ్లుగా దేశ వ్యాప్తంగా జనవరి 1 న శౌర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటారని అన్నారు. బ్రిటిష్ వారు సాధించిన అన్ని విజయాల్లో శూద్ర, అతిశూద్ర వీరుల పాత్ర కీలకమని అన్నారు. శివాజీ మహారాజ్, బీమా కోరేగావ్ వీరుల చరిత్రను ప్రజలకు తెలిపిన జ్యోతిరావు పూలే కు, ఆ యుద్ధ చరిత్ర స్ఫూర్తిని కొనసాగించిన బాబాసాహెబ్ అంబేద్కర్ లను దేశ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆనాడు భౌతిక యుద్ధం చేయాక తప్పలేదని, నేడు అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఆయుధంతో బహుజన రాజ్యాన్ని స్థాపించాలని అన్నారు.

దేశంలో ఏ పోరాటం జరిగినా అందులో శూద్ర ప్రజల త్యాగాలు ఉన్నాయని, దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటిన దేశ మూలవాసులకు న్యాయం జరగడం లేదని అన్నారు. దేశంలో వర్ణ వ్యవస్థ వల్లనే ఈ దేశం పరాయి పాలనకు గురైందని, శూద్రులు, అతిశూద్రులు విద్యకు, ఆస్తికి, అధికారానికి దూరమవడానికి కూడా వర్ణ వ్యవస్తేనని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి, రాజ్యాంగం వ్రాసుకొని, ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని చెపుతున్నా ఆనాటి పీష్వాల వారసులే నేటికీ పాలన కొనసాగిస్తున్నారని, దేశంలోని మెజార్టీ ప్రజలు ప్రజాస్వామిక బానిసత్వంలో కొనసాగుతున్నారని అన్నారు. శివాజీ, పూలే, నారాయణ గురు, పెరియార్, అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో నిజమైన చరిత్ర తెలుసుకొని బహుజనులు బానిసత్వం వీడి రాజ్యాధికారం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, కె యు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబు, బుద్ధిష్ట్ సొసైటీ కేంద్ర కమిటీ సభ్యులు మిద్దేపాక ఎల్లయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ సాగంటి మంజుల, ఎం 21 నాయకులు సంజీవ్, ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కేదల ప్రసాద్, బి.సి ఉద్యోగ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ బుసుగొండ ఓంకార్, వివిధ సంఘాల నాయకులు నలిగింటి చంద్రమౌళి, మల్లికార్జున్, నరహరి, సంగాల స్వరూప, ఫరీద, తాటికొండ సద్గుణ, మామిడి రాకేష్, కొండి కృష్ణ గౌడ్, జూకంటి రవీందర్, నలబోల సంజయ్, అనిశెట్టి సాయితేజ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు మండల కేంద్రంలో డీజేఎఫ్ కరపత్ర ఆవిష్కరణ

జనవరి 10న కరీంనగర్ లో డీజేఎఫ్ మహాసభను విజయవంతం చేయాలి.
డిజెఎఫ్ మండల అధ్యక్షులు కడియం రవివర్మ

అడ్డగూడూర్ జనవరి 1 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి,జె,ఎఫ్) అడ్డగూడూరు మండల అధ్యక్షులు కడియం.రవివర్మ ఆధ్వర్యంలో జనవరి10న కరీంనగర్ లో జరిగే డీ.జే.ఎఫ్ మహాసభ కరపత్రం ఆవిష్కరణ చేశారు.కడియం రవివర్మ మాట్లాడుతూ..ప్రజాహితమే లక్ష్యంగా పనిచేసేవారంతా జర్నలిస్ట్ లేనని.అక్షర యోధులకు చిన్న పెద్ద తారతమ్యం లేదని చాటి చెప్పుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయం గా ఏర్పడిన ప్రగతిశీల పాత్రికేయ ఐక్య కూటమే డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్) అని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ పనిచేసే చిన్న,పెద్ద పత్రికలతో పాటు యూట్యూబ్ న్యూస్ ఛానల్ డిజిటల్ వెబ్ మీడియాతో పాటు అన్ని రకాల మీడియాలో పనిచేసే అక్షర సైనికులు అందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ఆశయంతో డీ జే ఎఫ్ జాతీయ స్థాయిలో పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పనుమటి సైదులు,(న్యూస్ ఇండియా) బాలెంల కళ్యాణి దుర్గయ్య (ప్రజా సాక్షి) చింత సుధాకర్ (ప్రజా జ్యోతి),బాలెంల పరశురాములు(సత్యనిష్ఠ) నీర్మాల సందీప్(ప్రజా కలం), నీర్మాల వెంకటేశ్వర్లు(ప్రజా వాయిస్),తదితరులు పాల్గొన్నారు.

16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగింపు

ఉత్తర్వులు జారి చేసిన యాదాద్రి భువనగిరి డీఈవో...

యాదగిరిగుట్ట, జనవరి 1 (ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు హాజరు కాకుండా ఉన్న 16 మంది ఉ పాధ్యాయులను సర్వీస్ నుంచి తొలగిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాలోని పలు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న కొందరు ఉపాధ్యాయులు 2005 నుంచి కూడా సెలవులో ఉండి సంవత్సరాలుగా విధులకు హాజరు కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

విధులకు హాజరు కాని ఉపాధ్యాయులకు పలుమార్లు నోటీసులు ఇచ్చి,వేతనాలను నిలిపివేసినా స్పందన లేకపోవడంతో సర్వీస్ నుంచి పూర్తిగా తొలగిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఒకేసారి 16 మంది ఉ పాధ్యాయులను సర్వీసు నుండి రిమూవ్ చేయడం చర్చనీయాంశంగా మారింది...

నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు క్యాంప్ కార్యాలయంలో అందరికీ అందుబాటులో..

పాలేరు జనవరి 01(ప్రజా కలం న్యూస్)ఖమ్మం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు, పుర ప్రముఖులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

యాదగిరిగుట్ట, జనవరి 1 (ప్రజా కలం ప్రతినిధి)

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకుబుధవారం రోజు యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే స్వగృహంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి నూతన

సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, వేద పండితుడు నరసింహమూర్తి, ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బిర్లా ఐలయ్యకు రానున్న రోజులలో మంత్రి పదవి రావాలనివేదమంత్రాలతో ఆశీర్వచన సంకల్పం చేశారు,ఈ కార్యక్రమంలోఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భరత్ గౌడ్, గుండు నరసింహ గౌడ్, ములుగు నరసింహ, దుబ్బాల వెంకటరెడ్డి, ఉపేందర్, గడ్డమీది మాధవులు, తదితరులు పాల్గొన్నారు,

కొత్త సంవత్సరాన యాదాద్రికి పోటెత్తిన భక్తులు

యాదగిరిగుట్ట, జనవరి 01 (ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి: నూతన సంవత్సరం సందర్భంగా యాదగిరిగుట్టకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈ క్రమంలో స్వామి వారి ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. అలాగే ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంటన్నర సమయం పడుతోంది. స్వామి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.

క్రూర రాజ్యాన్ని కూల్చిన భీమాకోరేగావ్ వీరలకు జెజేలు

మోర్తాడ్, (ప్రజా కలం ప్రతినిధి) జనవరి01

విదేశీ ఆర్యుల దుర్మార్గపు ''మనుస్మృతి'' గ్రంథం ఈ దేశ బహుసంఖ్యాకులకు "ఆయుధం" ధరించే హక్కును నిషేధించింది. బ్రిటిష్ వారు అదే ఆయుధాన్ని ధరించే అవకాశం మహార్ బెట్టలియాన్ (బహుజన వీరులకు) ఇవ్వడం మూలన విదేశీ పేశ్వాల (బ్రాహ్మణుల) రాజ్యాన్ని కూల్చిన ఐతిహాసిక ఘనతను సాదించారు. ఇది చరిత్రలోనే "ఇండియా మానవ విముక్తి యుద్ధం" గా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్లు అభివర్ణించారు. మహారాష్ట్రలో ఇదే జనవరి ఒకటిన "బహుజనుల శౌర్య దినోత్సవం"గా యావత్తు ప్రజలు జరుపుతున్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి అమానవీయ మనుస్మృతిని అమల్లో పెట్టే కుట్రలో ఉన్నాయి. నిజాయితీగా భారత రాజ్యాంగాన్ని అమల్లో పెట్టండి లేదా

భీమాకోరేగావ్ లాంటి పోరాటాన్ని ప్రజలు అసరచేసుకొని పునరావృత్తానికి దారి తియ్యకుండా జాగ్రత్త పడాల్సి వస్తుందని అంబేద్కరైట్లు ఈ సందర్భంగా హితం పలికారు. మంగళవారం ఉదయం జిల్లా నిజమాబాద్ మోర్తాడ్ మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద పలు సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ శౌర్య విజయోత్సవం నిర్వహించారు. ఇందులో డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షులు అంగుళి మాలజీ, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు ఉమేష్ మహారాజ్, దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లూరి రాజారాం ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, మామిడి గంగాధర్, కూన ప్రవీణ్, బత్తుల గంగారాం తదితర్లు పేశ్వా రాజ్యాన్ని కూల్చిన వీరయోధులకు ఘనంగా నివాళి అర్పించారు.

నదుల అనుసంధానంపై ప్రధాన గురి

విజయవాడ : ఏటా వరదల సమయంలో సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. గోదావరి నదిలో కడలి పాలవుతున్న వేలాది టిఎంసీల నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ద్వారా కరవు పారద్రోలాలని యోచిస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు. గోదావరి జలాలను బనకచర్లకు తరలించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌లో పది సూత్రాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవరకూ సీమకు నీళ్లివ్వాలనే ఆలోచన ఎవరూ చేయలేదు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో ఒక ఒప్పందం జరిగిందని, ఆ సందర్భంలో శ్రీశైలం నుంచి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కెనాల్ నీరివ్వడానికి తాను సిద్ధంగా ఉన్నామని అన్నారని గుర్తు చేశారు. తెలుగుగంగ ద్వారా రాయలసీమ, తమిళనాడుకు నీరిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, ఏపీలో ఉన్న 90 శాతం ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తిచేసిన ఘనత టీడీపీది. గండికోట, కండలేరు, సోమశిల ఇలా అనేక ప్రాజెక్టులు నిర్మించాం. 2014 రాష్ట్ర విభజన సమయంలో నాటి కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. తెలంగాణలోని 7 మండలాలను ఏపీకి ఇస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రధాని మోదీకి చెప్పగా 7 మండలాలను ఏపీలో కలుపుతూ ఆర్డినెన్స్ తెచ్చారు. నీటి విషయంలో ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచన చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశాను. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రారంభించి పూర్తిచేశానన్నారు. గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోయే 3 వేల టీఎంసీల నీటిలో 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టడమే ఈ ప్రాజెక్టు చేపట్టడం వెనుక ముఖ్య ఉద్దేశమని వివరించారు. ప్రాజెక్టు పూర్తైతే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. పోలవరం నుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ కాగా, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్లు తరలిస్తామన్నారు. మూడోదశలో బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాము. గోదావరి నీటిని కృష్ణా నదికి దాని నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు తరలిస్తాము. ఈ ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. పెన్నా నది ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. వెలుగొండ ప్రాజెక్ట పూర్తి చేసి ప్రకాశం జిల్లాలో కరవును అరికట్టవచ్చన్నారు. వర్షపాతం ఎక్కువగా ఉన్నా నీటి కొరత ఉందని రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవు వల్ల సాగు దెబ్బతింది. సకాలంలో నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రతనాలసీమగా మార్చవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. మా ప్రభుత్వంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో తలసరి ఆదాయం 4-5 శాతానికి చేరింది. పట్టిసీమ రాకతో సకాలంలో పంట చేతికి అందుతోంది. 1970లో 371 టీఎంసీల నీరు 1994లో 5,959 టీఎంసీ నీరు 2024లో 4,114 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయిందని వివరించారు. ఈ 50 ఏళ్లలో సగటున యేడాదికి 3 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. ఈసారి వరుణుడు కరుణించడం, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతగా పనిచేయడంలో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 983 టీఎంసీలు నీటి నిల్వ ఉందని ప్రస్తుతం రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 729 టీఎంసీలుగా ఉందన్నారు. నదుల అనుసంధానం చేసి ఎక్కడికక్కడ రిజర్వాయర్లు కడితే రాష్ట్రంలో నీటి సమస్య అనేదే ఉండదన్నారు.

డెల్టాకు ... రాయలసీమకు

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్ల కు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. పోలవరంతో పాటు కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్యరూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు. ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొదట గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, రాఖీఃఅ, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అసవరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు. ఒక టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది. పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు. అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరి కి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయం పై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని...అందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు వేగంగా జరగాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తో పాటు ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

ఆయన సూచనతో పవన్...

కాకినాడ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే ఆయన ఎంచుకున్న విషయాల్లో అతి ముఖ్యమైనది తనను సరైన రూట్ లో నడిపించే అధికారి కోసం. అందుకోసం చాలా అన్వేషణ జరిపారు. అనేక మంది అభిప్రాయాలను తీసుకున్నారు. సమాచారాన్ని సేకరించారు. చివరకు కేరళలో ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్న కృష్ణతేజ్ ను తన ఓఎస్డీగా నియమించుకున్నారు. కేంద్ర ప్రభుత్వంతో చెప్పి మరీ యువ ఐఏఎస్ అధికారి కృష్ణతేజను నియమించుకున్న తర్వాత తనకు అప్పగించిన ముఖ్యమైన శాఖలపై అధ్యయనం చేశారు. కొంతకాలం అధికారులతో సమీక్షలకే పరిమితమయిన పవన్ కల్యాణ్ ఇప్పుడు క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ఇక అనేక కేంద్ర ప్రథకాలను రాష్ట్రానికి తీసుకురావడం వెనక కూడా ఐఏఎస్ అధికారి కృష్ణతేజ సూచనలు ఉన్నాయంటున్నారు. కృష్ణతేజ ఈ పథకం కింద నిధులు తేవచ్చని పవన్ కల్యాణ్ కు చెప్పడం, దాని వల్ల ఎంత నిధులు వస్తాయి? ఏ మేరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయవచ్చు? ఏ ఏ ప్రాంతాల్లో వాటిని ఖర్చు పెట్టాలి? నిబంధనలు ఏంటి? వంటి వాటిపై పవన్ కు బ్రీఫింగ్ ఇవ్వడంతో పవన్ కల్యాణ్ వెంటనే కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులను తెప్పిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో నిధులు, సర్పంచ్ లకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడంతో పాటు గ్రామసభలను ఏర్పాటు చేసి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆ పనులను చేపట్టడం వంటివి చేస్తూ నిజంగానే పల్లె పండుగ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మారుమూల ప్రాంతాలకు రహదారుల సౌకర్యం లేకపోవడం, డోలీలతో రోగులను తీసుకెళ్లడం కొన్ని దశాబ్దాల నుంచి చూస్తునే ఉన్నాం. అయితే ప్రభుత్వాలు మారినా ఆ ప్రాంతాలకు రహదారుల నిర్మాణం జరగలేదు. అస్సలు దానిపై ఎవరూ దృష్టి కూడా పెట్టలేదు. కానీ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ ఆ ప్రాంతానికి రహదారుల నిర్మాణం జరగాల్సిందేనంటూ పట్టుబట్టి నిధులను కేటాయించారు. ఇప్పటికే కొన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ లోనూ నిధులను ఏజెన్సీలో రహదారుల నిర్మాణం కోసం పవన్ వెచ్చించే అవకాశముంది. పవన్ కల్యాణ్ కు ఒక వెసులు బాటు ఉంది. ఇతర మంత్రుల్లాగా ఆయన నిధుల కోసమో... మరెవరి ఆదేశాల కోసమో ఎదురు చూడాల్సిన పనిలేదు. ఆయనకు ఏది మంచి అనిపిస్తే అది చేయడానికి అనువైన వాతావరణం ఉంది. ఆయన మాటను, ఆదేశాలను ఎవరూ కాదనలేని పరిస్థితి ఏపీలో ప్రస్తుత రాజకీయాల్లో ఉంది. అందుకే ఆయన ఫ్రీగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనికి తోడు కృష్ణ తేజ వంటి మంచి అధికారి పక్కన ఉండటంతో ఇక ఆయనకు ఎదురులేకుండా పోతుంది. రాజకీయాల్లోకి వచ్చిన పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన జనసేనను నిజంగా జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నంలో ఈ యువ ఐఏఎస్ అధికారి సూచనలను పవన్ ను కరెక్ట్ డైరెక్షన్ లోనే పనిచేస్తున్నాయి. ఇటీవల కడప వెళ్లి వైసీపీ నేతల దాడిలో గాయపడిన ఎంపీడీవో జవహర్ ను పరామర్శించడం కూడా పవన్ కల్యాణ్ రాజకీయ పరిణితి ప్రదర్శించారంటు న్నారు. సో.. డైరెక్షన్ కృష్ణతేజ అని జనసేనలో అందరూ చెబుతున్న విషయం.

అంతా అమరావతికేనా

విజయవాడ : మరావతి నిర్మాణానికి మాత్రం అరవై కోట్ల నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్నారు. రాజధాని నిర్మాణం కోసం అప్పులు చేసి మరీ జనవరి నెల నుంచి పనులు ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. సీఆర్డీఏ కు ఇప్పటికే ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల పనులకు సంబంధించి అనుమతిమంజూరు చేశారు. ఈవిషయాన్ని మున్సిపల్ మంత్రి నారాయణ తెలిపారు. మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. జనవరి నెల నుంచి పనులు ప్రారంభం కావాలని చంద్రబాబు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అయితే అమరావతిపై పెట్టిన శ్రద్ధ, ఖర్చుచేస్తున్న నిధులను సంక్షేమం కోసం మాత్రం పెట్టడంలో కూటమి సర్కార్ ఒకింత వెనకడుగు వేస్తుందన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. రాజధాని నిర్మాణం కావాలంటే ఉన్నట్లుండి అభివృద్ధి కాదని, కాలానుగుణంగా అక్కడ పరిస్థితులను బట్టి రాజధాని ప్రాంతం విస్తరిస్తుందన్నఅభిప్రాయం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తుంది. కానీ అదే పనిగా ఒకే పనికి ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి అసెంబ్లీ, సచివాలయం భవనాలను నిర్మించడం, అదీ ఇంత హడావిడిగా చేయడం ఎందుకన్న ప్రశ్నలు నెట్టింట వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ప్రాధాన్యత అంశమేకావచ్చు కానీ, అదే సమయంలో పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు కూడా అంతే అవసరమని చెబుతున్నారు. భారీగా అప్పులను సేకరించి వాటిని రాజధాని ఒక్కదానికే ఖర్చు చేయడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులకు తొలి విడతే ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తే వ్యయం లక్ష కోట్లు దాటే అవకాశం లేకపోలేదన్న అనుమానం కలుగుతుంది. రాజధానితో లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పిన చంద్రబాబు లక్ష కోట్లు అప్పులు చేసి మరీ అమరావతికి అందాలను తేవడం అవసరమా? అన్న ప్రశ్నలు కూటమి పార్టీలను ఇబ్బంది పెడుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వస్తే రాజధాని అమరావతికి ప్రాధాన్యత ఇస్తారని అందరూ ఊహించిందే. అయితే అదే సమయంలో ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ హామీలు, ఎన్నికల మ్యానిఫేస్టోను చూసి జనం కూటమి పార్టీల వైపు మొగ్గారు. ఏదైనా సమతుల్యంతో పనులు జరగాలి. ఇటు అభివృద్ధి పనులు, అటు సంక్షేమం సమానంగా జరుపుకుంటూ వెళితే ప్రజల్లో కూడా ఎలాంటి వ్యతిరేకత రాదని, కానీ వేల కోట్ల నిధులు అమరావతిలో కుమ్మరించడంపై సొంత పార్టీ నేతల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. రాజధానిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలు ఉన్నందున, వాటిని మళ్లీ నిర్మించకుండా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పెడితే బాగుంటుందన్న సూచనలు కూడా వెలువడుతున్నాయి. అమరావతి అభివృద్ధి చెందినంత మాత్రాన పోలో మంటూ పెట్టుబడులు వచ్చిపడతాయా? అన్న ప్రశ్నలు కూడా వినపడుతున్నాయి. సొంత పార్టీ క్యాడర్ కూడా ఈ విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్ననిర్ణయాలపై పెదవి విరుస్తుంది. ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి మాటనిలబెట్టుకునే ప్రయత్నం చేయాలి తప్పించి, నిధులన్నీఒకేచోట కుమ్మరించడం ఎంత వరకూ సబబని మరి కొందరు సోషల్ మీడియాలో నేరుగా పార్టీ నేతలను నిలదీస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో సుమారు యాభై ఏళ్ల అనుభవమున్న చంద్రబాబు నాయుడు ప్రజలనాడిని కూడా పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు చేపడితే బాగుంటుందన్న సూచనలు సైకిల్ పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి.

సింహపురిలో కాకాణి వర్సెస్ సోమిరెడ్డి

నెల్లూరు : మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మధ్య పొలిటికల్ ఫైట్ ప్రతీ రోజు క్లైమాక్స్ రేంజ్‌లోనే ఉంటోంది. ఒక ఇష్యూ పోతే మరో ఇష్యూ. ఏదో ఒక టాపిక్‌తో రాజకీయ రగడను రాజేస్తూనే ఉన్నారు. సబ్జెక్ట్..నియోజకవర్గానికి చెందిందా..రాష్ట్రస్థాయి అంశమా.. ఇద్దరి పర్సనల్ టాపిక్సా..అంశమేదైనా డైలాగ్ వార్ మాత్రం తప్పదు. ఇద్దరి నాయకుల్లో ఎవరో ఒకరు మీడియా ముందు కు వచ్చేస్తారు. డైలాగ్‌లు పేల్చి వెళ్లిపోతారుకాకాణి కన్నా ముందుగా సోమిరెడ్డి మీడియా ముందుకు వస్తే..వెంటనే నేనున్నానంటూ కాకాణి సీన్‌లోకి ఎంటర్ అయిపోతారు. అదే కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందుగా మీడియా ముందుకు వస్తే..మై హూనా అంటూ గట్టిగానే కౌంటర్ ఇచ్చేస్తారు సోమిరెడ్డి. వీరిద్దరి మాటల్లో వాస్తవం ఉందా.? లేదా.? అనేది పక్కన పెడితే మాటల యుద్ధం మాత్రం ఓ రేంజ్‌లో కంటిన్యూ అవుతూనే ఉంది. ఇలా దశాబ్దానికిపైగా వీరి మధ్య పొలిటికల్ వార్ కొనసాగుతోంది. గతంలో వీరిద్దరి మధ్య లిక్కర్, నకిలీ డాక్యుమెంట్స్, కోర్టు కేసులపై వివాదాలు, కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్, బెంగళూరు రేవ్ పార్టీ వంటి టాపిక్స్ పై మాటల యుద్ధం జరగ్గా..లేటెస్ట్‌గా ఎమ్మెల్యే సోమిరెడ్డిపై కాకాణి చేసిన అవినీతి ఆరోపణలు కాక రేపుతున్నాయి. అంతేకాదు రెండు రోజుల క్రితం కరెంటు చార్జీలపై వైసీపీ చేపట్టిన ఆందోళనలు..ఇద్దరి నేతల మధ్య మాటల యుద్ధానికి తెరతీశాయి. ఇరిగేషన్, మట్టి పనులు, ఉద్యోగుల బదిలీలలో ఎమ్మెల్యే సోమిరెడ్డి..ఎన్నో అవినీతి, అక్రమాలు చేశారని..ఓ ప్రముఖుడు సీఎం అపాయింట్మెంట్ ఇప్పించమని అడిగితే అతడ్ని గోల్డ్ లంచం అడిగాడని కాకాణి ఆరోపించారు. సోమిరెడ్డి వాట్సాప్ కాల్ లిస్ట్ బయటపెడితే విషయాలన్నీ బయటకు వస్తాయంటున్నారు. అంతటితో ఆగని కాకాణి..అవినీతి అక్రమాలకు పాల్పడలేదని కాణిపాకంలో ప్రమాణం చేయాలని సోమిరెడ్డికి సవాల్ చేశారుకాణిపాకంలో ప్రమాణం చేయాలంటూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేసి రెండు వారాలైనా సోమిరెడ్డి స్పందించలేదు. దీంతో సీఎం చంద్రబాబు అయినా సోమిరెడ్డి చేత కాణిపాకంలో ప్రమాణం చేయించాలని కాకాణి మరోసారి డిమాండ్ చేశారు. దీంతోపాటు పెరిగిన కరెంటు చార్జీలపై వైసీపీ శ్రేణులు చేసిన పోరుబాట సక్సెస్ అయిందని..చంద్రబాబు లాగా జగన్ అబద్ధాలు చెప్పి ఉంటే..జగన్ జీవితాంతం సీఎం ఛైర్‌లో ఉండేవారన్నారు కాకాణి. దీంతో వెంటనే ఎమ్మెల్యే సోమిరెడ్డి.. మీడియా ముందుకు వచ్చి కౌంటర్ చేశారు. కాకాణి తనపై చేసిన అవినీతి అక్రమాల ఆరోపణలపై పెద్దగా స్పందించని సోమిరెడ్డి..కరెంట్ చార్జీలపై వైసీపీ చేసిన నిరసనలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఐదేళ్లలో జగన్ పదిసార్లు కరెంటు చార్జీలు పెంచారని మండిపడ్డారు. ఇక కాకాణి కామెంట్స్‌పై ప్రశ్నిస్తే..ఆయన ఆరోపణలు ఎప్పుడూ ఉండేవే కదా అన్నట్లుగా కొట్టి పారేశారు సోమిరెడ్డి. ఇలా సుదీర్ఘకాలంగా వీరి మధ్య జరుగుతున్న ఈ మాటల యుద్ధం, పొలిటికల్ వార్ చూస్తుంటే..ఈ ఇద్దరు నేతలు రాజకీయాల్లో ఉన్నంత వరకు ఫైట్ కొనసాగుతూనే ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. ఈ ఇద్దరి డైలాగ్ వార్‌తో సర్వేపల్లి రాజకీయం కూడా ఎప్పుడూ లైమ్ లైట్‌లో ఉంటూ వస్తోంది.

అంబేద్కర్ పార్క్ నిర్వహణ ఎలా

విజయవాడ : విజయవాడ నగరం నడిబొడ్డున సరిగ్గా ఏడాది క్రితం ప్రారంభించిన 206 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహ నిర్వహణ భారంగా మారిందని వివిధ ప్రభుత్వ శాఖలు చేతులెత్తేస్తున్నాయి. ప్రతి నెల రూ.21లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తుండటంతో విగ్రహ నిర్వహణ భారాన్ని వదిలించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం పేరుతో ఈ ఏడాది జనవరిలో విజయవాడలో 206 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. నగరం మధ్యలో ఉన్న పిడబ్ల్యూడి గ్రౌండ్స్‌లో 125 అడుగుల విగ్రహాన్ని 80 అడుగుల ఎత్తైన పీఠంపై ఏర్పాటు చేశారు. 19ఎకరాల స్వరాజ్యమైదానంలో భారీ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టడం ద్వారా రాజకీయంగా లబ్ది కలుగుతుందని వైసీపీ భావించింది. రూ.200కోట్ల అంచనాలతో చేపట్టిన పనులు చివరకు రూ.400కోట్లకు పెరిగిపోయాయి. తెలంగాణలో అందులో సగం ఖర్చుతోనే అన్ని పనుల్ని పూర్తి చేశారు. ఏపీలో ఖర్చు అంచనాలను మించిపోయినా ఇంకా పనులు మాత్రం పూర్తి కాలేదు. కొందరు ఐఏఎస్ అధికారులు విగ్రహ నిర్మాణంలో చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు ఉన్నా దానిపై ఎలాంటి విచారణ చేయలేదు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు స్మృతివనం నిర్వహణకు ప్రతి నెల రూ.21లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంత డబ్బును వెచ్చించడం తమకు భారం అవుతోందని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం భావిస్తున్నాయి. విగ్రహ సందర్శన, ఎంట్రీల కోసం వసూలు చేస్తున్న ఫీజులతో నెలకు రూ.ఐదారు లక్షలు కూడా ఆదాయం రావడం లేదు. దీంతో ఈ ప్రాజెక్టును ఎలా వదిలించుకోవాలనే యోచనలో ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. దీనికి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానించాలని ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఉంది. అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం ఉన్న ప్రాంగణాన్ని ఆదాయం వచ్చేలా తీర్చదిద్దాలనే ఆలోచన ఉన్నా దానిపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయంలో స్పష్టత కొరవడింది. ఇటీవల ఈ ప్రాంగణంలో అనధికారిక ప్రదర్శన ఏర్పాటు చేయడంతో అంబేద్కర్ విగ్రహంపై ఈ రగడ మొదలైంది. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన ఇరిగేషన్ శాఖకు చెందిన పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌ను స్వరాజ్య మైదాన్‌గా గుర్తింపు ఉంది. స్వాతంత్ర్యానికి ముందు నుంచి నగరంలో సువిశాలమైన ప్రాంగణానికి గుర్తింపు ఉంది. ఈ ప్రాంగణానికి ఘనమైన చరిత్ర ఉంది. విజయవాడ నగరంలో మధ్యలో విగ్రహ ఏర్పాటు ద్వారా ఓటర్లకు చేరువ కావాలనే ఉద్దేశంతో నగరం మధ్యలో విగ్రహ ప్రతిష్టాపన చేసినా అది ఫలించలేదు. విగ్రహ నిర్మాణానికి ముందు పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌లో క్రమం ప్రైవేట్ ఎగ్జిబిషన్లు నడిచేవి. ఈ ప్రాంగణం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చేతిలోకి వచ్చాక కొందరు ఆదాయం కోల్పోయారు. ఇటీవల విగ్రహ ప్రాంగణంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడంతో రగడ మొదలైంది. ఓ వైపు ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదంటూనే ప్రైవేట్ ప్రదర్శనలు ఏర్పాటు చేయడంపై ప్రత్యర్థులు ప్రచారం ఉధృతం చేశారు. జిల్లా యంత్రాంగం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వాకంతో ఈ రగడ మొదలైనట్టు తెలుస్తోంది. విజయవాడ నగరం మధ్యలో సువిశాలమైన స్థలంతో పాటు పార్కింగ్ సదుపాయాలతో ఉన్న ప్రాంగణాన్ని విదేశీ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారు. ఇందుకు అవసరమైన డిజైన్లను కూడా రూపొందించారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు కోట్లాది రుపాయల్ని ప్రైవేట్ హోటళ్లకు చెల్లిస్తున్నారు. విజయవాడలో నిర్మిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటే ప్రభుత్వానికి ఖర్చు కలిసొచ్చే అవకాశం కూడా ఉంటుంది. ప్రైవేట్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు కమిషన్ల ప్రాతిపదికన పెద్ద ఎత్తున బిల్లులు చెల్లించడానికి ఏపీ ప్రభుత్వ శాఖలు అలవాటు పడిపోయాయి. అంబేద్కర్ పార్క్‌లో ఆడిటోరియం, మ్యూజియం, కాన్ఫరెన్స్ హాళ్లలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచించడం లేదు. ఈ హాళ్లను ప్రైవేట్ కార్యక్రమాలకు కూడా అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉంటుంది. మరోవైపు అంబేద్కర్ పార్క్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడంపై ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో రూ.400కోట్లతో నిర్మించిన పార్క్ నిర్వహణను ప్రైవేట్ వారికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. గత పాలకుల అసమర్థత, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి తీరని నష్టం జరిగింది. విధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తున్నాము. భావితరాలకు ఉపయోగపడే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ప్రజల్లో చర్చ జరగాలని ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు హైబ్రీడ్ విధానంలో ప్రైవేటు పార్టనర్ షిప్‌ను చేర్చే అంశాన్ని ఆలోచిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ప్రాజెక్టు గురించి కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించానని డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. సకాలంలో నిధులు అందితే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు.

మళ్లా సేమ్ ఫీడ్ బ్యాక్

విజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్నది ఫీడ్ బ్యాక్ ను తెప్పించుకోవడం తొలి నుంచి అలవాటు. 1995లో ఆయన తొలిసారి ముఖ్యమంత్రి అయిన సమయంలో ఈ ఫీడ్ బ్యాక్ ను పార్టీ కార్యకర్తల నుంచి కాకుండా ఐఏఎస్ అధికారుల నుంచి తెప్పించుకునేవారు. దీంతో పాటు ఇంటలిజెన్స్ నివేదికలు ఎలాగూ వచ్చేవి. తన గురించి,తన ప్రభుత్వ పాలన గురించి జనం ఏమనుకుంటున్నారో తెలుసుకోవడానికి ఆయన చేసిన ప్రయత్నమిది. ఒకరకంగా ఇలా తెలుసుకోవాలనుకోవడం మంచిదే. ఎందుకంటే జనాభిప్రాయాన్ని బట్టి ఏ రాజకీయ పార్టీ మనుగడ అయినా కొనసాగుతంది. అందుకే ఫీడ్ బ్యాక్ అనేది అత్యంత ముఖ్యమైన విషయం. ఒకరకంగా ఫీడ్ బ్యాక్ తీసుకోవడమనేది చంద్రబాబు నుంచే మొదలు అనుకోవాలి. అయితే ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో జనం మనసులో ఉన్న మాటలను సరిగా చంద్రబాబుకు చేరవేసేవారు కారు. దీంతో వచ్చే ఫీడ్ బ్యాక్ లో నిజాలు కేవలం ముప్ఫయి శాతం మాత్రమే ఉండేవన్నది కాదనలేని వాస్తవం. ఎందుకంటే తమ లోపాలు బయటపడతాయని జనం వాయిస్ ను చంద్రబాబుకు ఐఏఎస్ లు చేర్చరు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది. ఇటు ఐఏఎస్ లను, ఐపీఎస్ లను ఏ నేతా నమ్ముకోవడం లేదు. అందులో చంద్రబాబు కూడా ఒకరు. అలాగే పార్టీ కార్యకర్తలను కూడా విశ్వసించడం లేదు. కానీ అందుకోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసుకుంటున్నారు. నిధులు గుమ్మరించి మరీ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై జనం నాడిని తెలుసుకుంటారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఐప్యాక్ టీంతో నివేదికలు తెప్పించుకునే వారు. కానీ మొన్నటి ఎన్నికలలో దారుణంగా ఓటమిపాలయ్యారు. ప్పుడు చంద్రబాబు కూడా రాబిన్ శర్మ నేతృత్వంలో ఒక బృందానికి ఈ బాధ్యతలను అప్పగించినట్లు సమాచారం. పాలనలో సమస్యలు, పథకాల అమలులో లోటుపాట్లు, వాటికి పరిష్కారాలపై అధ్యయనం చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతోందో నేరుగా ముఖ్యమంత్రికి నివేదించడం ఈ బృందం చేసే ముఖ్యమైన పని. ఈ బృందానికి 'చీఫ్ మినిస్టర్ ఫెలోస్' అని పేరు పెట్టారని తెలిసింది. దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన ప్రతిభావంతులను ఈ టీం కోసం ఎంపిక చేయనున్నారు. వీరికి ఆకర్షణీయమైన జీతభత్యాలు ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం ఒక్కొక్కరికి ఒక్కో జిల్లా బాధ్యతలు కేటాయించనున్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి వీరంతా జిల్లాలకు వెళ్లి జనం నాడిని తెలుసుకోనున్నారు. నేరుగా సీఎం కార్యాలయానికి నివేదికల రూపంలో అందచేయనున్నారని చెబుతున్నారు రాబిన్ శర్మ మొన్నటి ఎన్నికల్లో ఎన్నికల వ్యూహకర్తగా టీడీపీకి పనిచేశారు. ఆ టీం సేవలనే చీఫ్ మినిస్టర్ ఫెలోస్ లో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఖచ్చితమైన సమాచారాన్నినిర్మొహమాటంగా అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ టీంను ఏర్పాటు చేసుకున్నారు. ఉచితఇసుక, మద్యం పాలసీ, సూపర్ సిక్స్ హామీలు, ఉచిత గ్యాస్ వంటి పథకాలతో పాటు కూటమి పార్టీల కలయికపై కూడా జనం అభిప్రాయాలను ఎప్పటికప్పుడు ఈ టీం సేకరించి సీఎంవోకు అందచేయనుంది. అందులో ఏమైనా లోటు పాట్లు ఉంటే వెంటనే సరిదిద్దుకోవడానికి వీలవుతుందని చంద్రబాబు కొంత ఆర్థికభారమైనా మరోసారి గెలుపుకోసం ఈ టీంను ఏర్పాటు చేసుకన్నారని చెబుతున్నారు. చూద్దాం.. మరి రాబిన్ శర్మ ఈసారి ఎలాంటి ఫలితాలను చంద్రబాబుకు చెంతకు చేరవేస్తారనేది? అయితే చంద్రబాబుకు ఖచ్చితమైన సమాచారం వస్తుందా? రాదా? అన్నది కూడా తేలాల్సి ఉంది.

ఇస్రో సరికొత్త రికార్డ్..

బెంగళూరు : ఇస్రో పెద్ద రికార్డులు సృష్టించింది. అమెరికాకు చెందిన నాసా వంటి అంతరిక్ష సంస్థలకు ఇస్రో గట్టి పోటీనిస్తోంది. తాజాగా, ఇస్రో మరో చరిత్ర సృష్టించింది. శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ-సీ60 రాకెట్ నుంచి 2 చిన్న అంతరిక్ష నౌకలను ప్రయోగించారు. భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో రెండు రాకెట్లను డాకింగ్, అన్‌డాకింగ్ చేయడం ఇస్రో చరిత్రలో ఇదే తొలిసారి. అంటే వేల కిలోమీటర్లు.. గంటకు 200 కి.మీ వేగంతో ఎగురుతూ, అంతరిక్షంలో నిర్దిష్ట ప్రదేశంలో 2 స్పేస్‌క్రాఫ్ట్‌లను కలపడం-స్పేస్ డాకింగ్ ప్రయోగాలకు ఉద్దేశించిన ఖూఒఎ-అ60ని ఇస్రో ప్రయోగించిందిస్వీయ పరిజ్ఞానం, స్వదేశీ యువ శాస్త్రవేత్తలతో తెలుగు నేలపై రూపకల్పన చేసిన స్పేస్ డెక్స్.. స్పాడెక్స్ గా పిలిచే ఈ ఉపగ్రహాన్ని.. ఇస్రో ప్రయోగ కేంద్రమైన తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ థావన్ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి పంపింది. ఖూఒఎ సిరీస్‌లో ఇది 62వ ప్రయోగం కాగా ఇప్పటివరకు 59 ప్రయోగాలు విజయవంతమయ్యాయి. ఇక ఖూఒఎ కోర్ అలోన్ దశతో చేసే 18వ ప్రయోగం కావడం విశేషం. ఈ మిషన్ విజయవంతం అయిన తర్వాత, భారతదేశం అమెరికా, రష్యా, చైనా ఎలైట్ క్లబ్‌లో చేరింది. ఎాఖీూ ఈ మిషన్ పేరు స్పేస్ డాకింగ్ ప్రయోగం అంటే రాజూజీఆవలీ గా భావిస్తారు. ఈ డాకింగ్ సిస్టమ్‌పై ఇస్రో ఇప్పుడు పేటెంట్ తీసుకోవడం భారతదేశానికి గర్వకారణం. ఎందుకంటే, సాధారణంగా ఏ దేశమూ డాకింగ్, అన్‌డాకింగ్ క్లిష్టమైన వివరాలను వెల్లడించదు. అందువల్ల ఎాఖీూ దాని స్వంత డాకింగ్ యంత్రాంగాన్ని సృష్టించుకోవలసి వచ్చింది. అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్‌ను నిర్మించాలనే కల, చంద్రయాన్-4 విజయం ఈ మిషన్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ మిషన్‌లో 2 అంతరిక్ష నౌకలు ఉన్నాయి. ఒకదాని పేరు టార్గెట్. కాగా మరొకదాని పేరు చేజర్. రెండింట బరువు 220 కిలోలు. ఖూఒఎ-అ60 రాకెట్ నుండి 470 కి.మీ ఎత్తులో రెండు వ్యోమనౌకలను వేర్వేరు దిశల్లో ప్రయోగించనున్నారు. ఈ సమయంలో టార్గెట్, ఛేజర్ వేగం గంటకు 28 వేల 800 కిలోమీటర్లకు చేరుకుంటుంది. డాకింగ్ ప్రక్రియ ప్రారంభించిన 10 రోజుల తర్వాత ప్రారంభమవుతుంది. అంటే టార్గెట్, ఛేజర్ ఒకదానితో ఒకటి అనుసంధానించి ఉంటాయి. ఛేజర్ వ్యోమనౌక సుమారు 20 కిలోమీటర్ల దూరం నుండి లక్ష్య వ్యోమనౌక వైపు కదులుతుంది. దీని తరువాత, ఈ దూరం 5 కిలోమీటర్లకు, ఆపై ఒకటిన్నర కిలోమీటర్లకు తగ్గుతుంది. ఆ తర్వాత అది 500 మీటర్లుగా మారుతుంది. ఛేజర్, టార్గెట్ మధ్య దూరం 3 మీటర్లు ఉన్నప్పుడు.. డాకింగ్ ప్రక్రియ అంటే రెండు అంతరిక్ష నౌకలను కలిపే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఛేజర్, టార్గెట్ కనెక్ట్ అయిన తర్వాత విద్యుత్ శక్తి బదిలీ అవుతుంది. ఈ మొత్తం ప్రక్రియ భూమి నుండే నియంత్రించడం జరుగుతుంది. ఈ మిషన్ ఇస్రోకి ఒక పెద్ద ప్రయోగం, ఎందుకంటే భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలు ఈ మిషన్‌పై ఆధారపడి ఉంటాయి. ఈ డాకింగ్-అన్‌డాకింగ్ టెక్నిక్ చంద్రయాన్-4 మిషన్‌లో ఉపయోగించడం జరుగుతుంది. అంటే చంద్రయాన్-4 మిషన్ విజయంస్పేస్ఎక్స్ విజయంపై ఆధారపడి ఉంటుంది. ఈ మిషన్ సాంకేతికత నాసా వంటిదాని స్వంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడానికి ఉపయోగించ జరుగుతుంది. ఇది కాకుండా, ఉపగ్రహ సర్వీసింగ్, ఇంటర్‌ప్లానెటరీ మిషన్‌లు, చంద్రుని పైకి మానవులను పంపడానికి కూడా ఈ సాంకేతికత అవసరం. ఇస్రో ప్రకారం, ఒకే మిషన్‌ను అనేక దశల్లో ప్రారంభించినప్పుడు ఈ సాంకేతికత అవసరం.

ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

- వార్షిక తనిఖీల్లో జగిత్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల : పోలీస్ స్టేషన్ కు ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి,పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షనిస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి,రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఎస్పీ ప్రారంభించారు,పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మథరావు, గీత, మల్లేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రీ బ్రాండింగ్.... పోలీసుల లోగో మార్పు

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం పోలీసు చిహ్నాన్ని 'టీఎస్" (తెలంగాణ రాష్ట్రం) నుంచి టీజీ(తెలంగాణ ప్రభుత్వం) గా మార్చడానికి తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి మధ్య కొనసాగుతున్న రాజకీయ పోటీకి ప్రతీక. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే టీఎస్ స్థానంలో టీజీ తెచ్చింది. రిజిస్ట్రేషన్లు అన్నీ టీఎస్‌కు బదులుగా టీసీతో జరుగుతున్నాయి. టీఎస్ఆర్టీసీ కూడా టీజీఆర్టీసీగా మారింది. ఇక ఇప్పుడు టీఎస్ పోలీస్‌లోగో కూడా మారిపోయింది. తెలంగాణ హోం శాఖ ఇటీవల కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా ప్రకటించారు. ఈ మార్పుల్లో భాగంగా, కానిస్టేబుల్‌ల నుంచి నాన్‌కేడర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వరకు ఉన్న సిబ్బందికి పీక్ క్యాప్‌పై మోనోగ్రామ్‌లో ఇప్పుడు "టీఎస్""కి బదులుగా "టీజీ" ఉంటుంది. అదనంగా, గతంలో 'తెలంగాణ స్టేట్ పోలీస్' అని చదివిన లోగో ఇప్పుడు 'తెలంగాణ పోలీస్'గా సరళీకృతం చేయబడుతుంది. అంతేకాకుండా, షోల్డర్ బ్యాడ్జ్‌లకు కూడా అప్‌డేట్‌లు ఉంటాయి. తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం పోలీసు చిహ్నాన్ని 'టీఎస్" (తెలంగాణ రాష్ట్రం) నుంచి టీజీ(తెలంగాణ ప్రభుత్వం) గా మార్చడానికి తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి మధ్య కొనసాగుతున్న రాజకీయ పోటీకి ప్రతీక. ఈ చర్య ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేసిన విస్తృత రీబ్రాండింగ్ ప్రయత్నంలో భాగం, ఇందులో కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హయాంలో బీఆర్ఎస్ హయాంలో స్థాపించబడిన రాష్ట్ర చిహ్నాలు మరియు చిహ్నాలను మార్చడం కూడా ఉందివాహన రిజిస్ట్రేషన్ ప్లేట్లలో అత్యంత ముఖ్యమైన మార్పు ఒకటి. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా అధికారికంగా అన్ని వాహనాలకు సంబంధించిన రాష్ట్ర కోడ్ 'టీఎస్' నుంచి 'టీజీ'కి మార్చబడింది. ఈ అప్‌డేట్ అన్ని కొత్త వాహనాల రిజిస్ట్రేషన్‌లకు తక్షణమే అమలులోకి వస్తుంది, ఇది మునుపటి అడ్మినిస్ట్రేషన్ బ్రాండింగ్ నుండి స్పష్టమైన నిష్క్రమణను సూచిస్తుంది. వాహన రిజిస్ట్రేషన్‌తో పాటు వినియోగం ప్రభుత్వంలోని అన్ని అధికారిక పత్రాలు కమ్యూనికేషన్‌లకు విస్తరించబడుతుంది. ఇందులో విధాన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు, సర్క్యులర్ నివేదికలు ఉన్నాయి, ఇవి ఇప్పుడు కొత్త సంక్షిప్తీకరణను ప్రతిబింబించేలా తప్పనిసరి. ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్త సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ఈ ఆదేశం వర్తిస్తుంది, అన్ని రకాల అధికారిక కమ్యూనికేషన్‌లు కొత్త గుర్తింపుకు అనుగుణంగా ఉండేలా చూస్తాయి. ఈ మార్పు ప్రభుత్వ కార్యాలయాల లోపల, వెలుపల, అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో అనుబంధించబడిన వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ ప్రాంతాలలో 'టీఎస్'కి సంబంధించిన అన్ని సూచనలు 'టీజీ'తో భర్తీ చేయబడతాయి, ఇది వివిధ కమ్యూనికేషన్ ఛానెల్‌లలో కొత్త బ్రాండింగ్‌ను బలోపేతం చేస్తుంది. ఇంకా, ఈ మార్పుతో కలిపి ఇతర రాష్ట్ర చిహ్నాలను నవీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోంది.

క్యాబేజీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

హైదరాబాద్ : మన రోజువారి ఆహారంలో తప్పనిసరిగా ఆకుకూరలు, కూరగాయలు ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తారు. అలాగే, అన్ని కూరగాయలతో పాటు క్యాబేజీని కూడా తప్పనిసరిగా తినమని చెబుతుంటారుక్యాబేజీలో ఉండే పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలిస్తే అస్సలు తినకుండా ఉండలేరు. క్యాబేజీలో రోగనిరోధక శక్తి పెంచే గుణం ఉంటుంది. డయాబెటిక్, థైరాయిడ్ సమస్యలను సైతం క్యాబేజీ సమర్థంగా ఎదుర్కొంటుంది. క్యాబేజీ తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..క్యాబేజీలో ఎక్కువ శాతం నీరు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మనకు రోజంతటికీ కావాల్సిన హైడ్రేషన్ అందిస్తుంది. బరువు తగ్గాలని ప్రయత్నించేవారికి మంచిది. క్యబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు క్యాబేజీలో ఫైబర్, విటమిన్ కే, సీ కూడా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మంచిది. ప్రాణాంతక గుండె, క్యాన్సర్ సమస్య నుంచి మనల్ని కాపాడుతుంది. క్యాబేజీలో యాంటీహైపర్‌గ్లైసెమిక్ గుణం కలిగి ఉంటుంది. ఇది మధుమేహం బాధితులకు మంచిది. డయాబెటిస్ నెఫ్రోపతి నుంచి కాపాడుతుంది. క్యాబేజీలో గ్లూకోసైనోలేట్స్, సల్ఫర్ ఉంటుంది. అంతేకాదు క్యాబేజీలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కేన్సర్ ను నివారిస్తుంది అని వెబ్ ఎండీ తెలిపింది. క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందకుండా చేస్తుంది. క్యాబేజీ అన్ని సీజన్లలో మార్కెట్లో సులభంగా అందుబాటులో ఉంటుంది. క్యాబేజీలో ఆంథోసైనిన్స్ ఉంటాయి. ఆర్థ్రరైటిస్ సమస్యలకు చెక్ పెడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతోపాటు బీపీని తగ్గిస్తుంది. దీంతో గుండె సమస్యలకు చెక్ పెడుతుంది. ఫైబర్ పుష్కలంగా ఉండే క్యాబేజీ చెడు కొలెస్ట్రాల్ తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఇది కడుపు అల్సర్ రాకుండా చేస్తుంది. క్యాబేజీని డైట్లో చేర్చుకోవడం వల్ల మన శరీర వనితీరు కూడా మెరుగవుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య కూడా మీ దరిచేరదు. శరీరంలో మంట వాపు సమస్యలకు కూడా క్యాబేజీ చెక్ పెడుతుంది. దీంతో కేన్సర్, గుండె సమస్యలు, డయాబెటీస్, అల్జీమర్స్‌తో బాధపడేవారికి ఎంతో ఆరోగ్యం.

పాలమూరు కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరు?

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకం కోసం టీ పీసీసీ అన్వేషణ మొదలుపెట్టింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మధుసూదన్ రెడ్డి అధ్యక్ష పదవికి ఎన్నికై రెండేళ్లు గడిచిపోవడం, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో జిల్లా అధ్యక్షుడు నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తులు మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిక్యాన్ని చాటింది. మొత్తం 14 సీట్లలో 12 చోట్ల విజయం సాధించింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించారు. జిల్లాలోని మహబూబ్ నగర్, దేవరకద్ర, జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీనే గెలిచింది. డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి ఆ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చాడని టాక్ కూడా ఉంది. ఇక మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని జడ్చర్ల , మహబూబ్ నగర్ , దేవరకద్ర మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు . ఇలాంటి సమయంలో ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ అందరినీ సమన్వయ పరుస్తూ, ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేసే విమర్శలను తిప్పికొడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగే, సమర్దుడైన సత్తా గల నాయకుడి కోసం టీ పీసీసీ వెతుకుతున్నట్లు సమాచారం. ముప్పై ఏండ్ల నుంచి పార్టీకి విధేయతగా పనిచేస్తూ, పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా, కష్టాల్లో, నష్టాల్లో పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న అనేకమంది పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. ఈ పదవిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలలోని పార్టీ ప్రముఖులు పలువురు ఆశిస్తుండడంతో పార్టీ అధిష్టానానికి అధ్యక్షుడి ఎంపిక ఓ సవాల్ మారింది. పదవిని ఆశిస్తున్న వారంతా అంగబలం, అర్థబలం ఉన్న వారే కావడంతో అందరినీ మెప్పించి, ఒప్పించి వారిలో ఒక్కరిని అధ్యక్షుడిగా ఎంపికచేయడం పీసీసీకి తలకు మించిన భారంగా మారిందట. మహబూబ్ నగర్ జిల్లాలో గల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులనే జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని అధిష్ఠానం పై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఓటు బ్యాంకు ఉన్న మూదిరాజ్ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు సంజీవ్ ముదిరాజ్, ఎస్పీ వెంకటేష్, జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లిం వర్గంలోని జహీర్ అక్తర్, రబ్బానీ, సిరాజ్ ఖాద్రీ ల పేర్లు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. కాగా, ఇప్పటికే పార్టీ అధిష్ఠానం, కొన్ని పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలతో టీపీసీసీ చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. మొత్తంగా డీసీసీ నుంచి ఆరడజను మంది నేతలు పోటీ పడుతుండటంతో.. పార్టీ హైకమాండ్ ఎటు తేల్చుకోలేక పోతుదంట. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీసీసీ పదవి విషయంలో నేతల నుంచి అసంతృప్తు జ్వాలలు ఎగిసిపడకుండా బంతిని ఎమ్మెల్యేల కోర్టులోనే వదిలేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో డీసీసీ పీఠంపై కూర్చునే నేతలెవరో తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే అంటున్నారు.

విద్యారంగంలో పలు మార్పులు

ఉపాధ్యాయ నియామకాలతో పాఠశాలల బలోపేతం

సకాలంలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు - నూతన విద్యావిధానానికి సిద్ధమవుతున్న ప్రభుత్వం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.260కోట్లు - టోకెన్లు ఇచ్చి 12నెలలైనా అందని వైనం

కోదాడ : విద్యారంగానికి 2024 కాస్త కలిసివచ్చింది. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మినహా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో విద్యారంగం కాస్త గాడిలో పడింది. 2024-25 విద్యా సంవత్సరంలో జూన్‌లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, ఆగస్టు నాటికి 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందాయి. ఇంటర్, డిగ్రీ విద్యార్థులు సెప్టెంబరు నాటికే ఉపకారవేతనాల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు లభించింది. విద్యార్థుల మెస్, కాస్మెటిక్ చార్జీలను ప్రభుత్వం 40శాతం పెంచింది. ఉపాధ్యాయుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తిచేయడంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తగ్గింది. అంతేగాక ప్రతీ మండలానికి ఇన్‌చార్జ్ ఎంఈవోలను నియమించడంతోపాటు ఉపాధ్యాయ, ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు చెల్లించిం ది. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేసింది. విద్య ఉమ్మడి జాబితాలో ఉండటం, కేంద్ర ప్రభు త్వం వన్ నేషన్, వన్ ఎడ్యుకేషన్ పాలసీకి సహకరించాలని ఇటీవల జరిగిన జాతీయ విద్యా సదస్సులో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడంతో పాఠశాల విద్యకు నిధులు అధికంగా వచ్చే అవకాశం ఏర్పడింది. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. గత విద్యా సంవత్సరంతో పోల్చితే నవంబరులోనే డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు పూర్తికాగా, మార్చిలో రెండో సెమిస్టర్‌కు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే సీనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు పూర్తికాగా, మార్చిలో జరిగే వార్షిక, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పదో తరగతి పరీక్షలకు మరో 100రోజుల సమ యం ఉండటంతో ఉత్తమ ఫలితాలు సాధనకు లక్ష్య పథకంలో భాగంగా ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళలో విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు.

దోస్త్‌తో డిగ్రీలో పూర్తిస్థాయిలో నిండని సీట్లు

ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 62 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వాటిలో 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కాగా, 50 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 30వేల సీట్లు ఉన్నాయి. కాగా, 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు సుమారు 6వేల మంది మాత్రమే. 12 కళాశాలలు జీరో అడ్మిషన్లకు పరిమితమయ్యాయి. 30 కళాశాలల్లో కేవలం 30మంది మాత్రమే చేరారు. ఇదిలా ఉంటే గత విద్యా సంవత్సరంలో సెమిస్టర్ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే మొదటి సెమిస్టర్ పరీక్షలు పూర్తికాగా, విద్యార్థులు రెండో సెమిస్టర్‌కు సిద్ధం అవుతున్నారు. మరో వైపు మొదటి సంవత్సరం ఇంటర్, డిగ్రీలో చేరిన విద్యార్థులు సకాలంలో ఉప కారవేతనాలకు ధరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వడం, ఈ ప్రక్రియ పూర్తి కావడంతో పెండింగ్‌కు అవకాశం లేకుండా పోయింది.

రూ.260కోట్లు ఫీజు బకాయి

ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 62 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. 12 కళాశాలలు జీరో అడ్మిషన్లుగా మిగిలాయి. ఉమ్మడి జిల్లాలో 16 ఇంజనీరింగ్, 62 డిగ్రీ కళాశాలు ఉండగా, వాటిలో 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలు కాగా, 50 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలకు నాలుగేళ్లుగా సుమారు రూ. 260కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. బకాయిలకు సంబంధించి ప్రభుత్వం 12నెలల క్రితం టోకెన్లు ఇచ్చినా నేటికీ ఆ సొమ్ము కళాశాలల యాజమాన్యాలకు అందలేదు. బకాయిలు విడుదల చేయాలని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఇప్పటికే రెండుసార్లు కళాశాలల బంద్ నిర్వహించాయి. ఆ సందర్భంలో బకాయిలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటికీ అమలుకాకపోవడంతో యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోక వైపు దోస్త్ (తెలంగాణ డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస)తో డిగ్రీలో గత ఏడాదితో పోల్చితే అడ్మిషన్లు తగ్గడం ఆందోళన కలిగించే అంశం.

ఎంఈవోల నియామకం

గత విద్యా సంవత్సరం వరకు మూడు నుంచి నాలుగు మండలాలకు ఒక ఎంఈవో ఉండేవారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగం బలోపేతాని కి, జవాబుదారీతనం పెంచేందుకు ప్రతీ మండలానికి ఒక ఎంఈవోను నియమించింది. దీంతో ప్రభు త్వ పాఠశాలలపై పర్యవేక్షణ పెరగటంతోపాటు, పాలనాపరంగా మార్పు వచ్చినట్లయింది.

ఉమ్మడి జిల్లాలో 3,731 ప్రభుత్వ పాఠశాలలు

ఉమ్మడి జిల్లాలో 3,731 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 2,039 పాఠశాలలు, యాదాద్రి జిల్లాలో 712 పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 690 పీఎస్, 80 యూపీఎస్, 210 జడ్పీహెచ్ఎస్, మొత్తంగా 980పాఠశాలలు ఉన్నాయి. 53 కస్తూర్బా, ఇతర గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో సుమారు 4.50లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందడంతో చదువుకు ఆటంకం తొలగినట్టయింది.

మారనున్న ఎస్ఎస్‌సీ బోర్డు

విద్య కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో ఉంది. వన్ నేషన్, వన్ ఎడ్యుకేషన్‌లో భాగంగా కేంద్రం నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చింది. ఈ విధానం ప్రకారం నర్సరీ నుంచి 2వ తరగతి వరకు ప్రీప్రైమరీ, 3 నుంచి 8వ తరగతి వరకు మాధ్యమిక విద్య, 9నుంచి ఇంటర్ సెంకడ్ ఇయర్ వరకు హైస్కూల్ లేదంటే ప్లస్ టూ విధానాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే అమలుచేస్తోంది.

బీజేపీయేతర రాష్ట్రాల్లో సైతం నూతన విద్యావిధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలకు సూచించింది. లేదంటే నిధులు ఇచ్చేది లేదని తేల్చిచెప్పింది.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

సూర్యాపేట: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్ నుంచి వెబెక్స్ ద్వారా వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ని జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్‌స్పాట్స్ వద్ద చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సూర్యాపేట పట్టణంలోని జనగాం క్రాస్‌రోడ్డు సమీపంలో జరుగుతున్న పనులతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించాలన్నారు. కోదాడ జాతీయ రహదారి ఎన్‌హెచ్-67వద్ద గల అప్రోచ్ రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మునిసిపాలిటీల పరిధిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. కోదాడ-మిర్యాలగూడ రోడ్డులో గోవిందాపురం గ్రామంతోపాటు మరి కొన్ని మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో వేణుమాధవ్, ఆర్అండ్‌బీ ఈఈ సీతారామయ్య, డీఈ రాహుల్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు. మేళ్లచెర్వు: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దులో భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు. వచ్చే వేసవిలో ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ వీవీ అప్పారావు, ఆర్డీవో శ్రీనివాసులు, డీపీవో నారాయణరెడ్డి, డీఎంహెచ్‌వో కోటాచలం, డీడబ్ల్యూవో నరసింహారావు, డీఈవో అశోక్, పీఆర్‌డీఈ వెంకటయ్య, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో ఖాజా అజ్గర్ అలీ, ఎస్ఐ పరమేష్, మెడికల్ ఆఫీసర్ సీతామహాలక్ష్మి, వ్యవసాయాధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో వామపక్షాల నిరసన

కాకినాడ : బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వామపక్ష పార్టీల దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ముందుగా ధర్నా శిబిరం వద్ద నుండి ప్రదర్శన గా ఇంద్రపాలెం వంతెన అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి,అంబేద్కర్ విగ్రహానికి వామపక్షాల నాయకులు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ నిమ్న వర్గాలకే పరిమితం చేయరాదని, దేశంలో సకల రంగాల అభివృద్ధిలో అంబేద్కర్ ఆలోచన ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని అణువణువునా అంబేద్కర్ విమర్శించారని తెలిపారు. 1927 డిసెంబర్ 25 న మనుధర్మశాస్త్రాన్ని బహిరంగంగా దహనం చేసిన విషయాన్ని గుర్తించాలన్నారు. పార్లమెంట్ లో అమిత్ షా వ్యాఖ్యలు యథాలాపంగా అన్నవి కాదని బిజెపి ఉద్దేశపూర్వకంగానే రాజ్యాంగం పై దాడి చేస్తోందన్నారు. అందుకు అమిత్ షా వ్యాఖ్యలు పరాకాష్టగా నిలిచారన్నారు. ప్రజాస్వామిక వాదులు, దేశహితం కోరుకునే ప్రతిఒక్కరూ బిజెపి సిద్ధాంతాన్ని వ్యతిరేకించాలన్నారు. పార్లమెంట్ అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.

శబరిమలలో భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అన్నప్రసాదాలు

హైదరాబాద్ : భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 14వ తేదీ వరకు, శబరిమల లోని నీలకల్ మార్గమధ్యంలో, శబరి కి వచ్చే భక్తులు మాలాదార ణ ధరించిన అయ్యప్ప స్వాములకు, ప్రతిరోజు వేలాదిమందికి, అల్పాహారం అన్నదానం మంచినీరు, పంపిణీ, కార్యక్రమాన్ని, నిర్వహించబోతున్నామని, భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు క్యా తం రాధాకృష్ణ తెలిపారు, ఈ మేరకు, హైదరాబాద్ లోని, బాస్ ప్రధాన కార్యాలయంలో, శబరిమలలో నిర్వహించే అన్నదాన, అల్పాల కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరణను, అయ్యప్ప భక్తులతో కలిసి నిర్వహించారు, ఈ సందర్భంగా క్యా తం రాధాకృష్ణ మాట్లాడుతూ,,, గత 16 సంవత్సరాలుగా నిరంతరం, శబరి లోని నీలకల్లో ప్రతిరోజు వేలాది మంది అయ్యప్ప భక్తులకు, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్నామన్నారు, ఈసారి నీలకల్ మార్గమధ్యంలో, అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు, ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమానికి, ఎవరైనా దాతలు ఆర్థిక, వస్తు రూపేనా,సహాయ సహకారాలు అందించేవారు, లిలిలి.ఫ్రవశ్రీజూజీనివవటఎ. తిని వెబ్సైట్లో, తము అందించే సహకారాన్ని అందించాలని రాధాకృష్ణ, విజ్ఞప్తి చేశారు

కలెక్టర్ ముందు రైతు ఆత్మహత్యాయత్నం

అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఎదుట రైతు పురుగులు మందు తాగాడు. రమణ పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. ఇటీవల రమణ ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని కి ఆహుతి అయింది. అధికారులు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోక పోవడంతో ఆత్మహత్య యత్నం కి పాల్పడ్డాడు. రమణను హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

పెద్దపల్లి : జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్లోని తన చాంబర్లో ఆర్చరీ క్రీడాకారుడు ధీరజ్రావుకు కాంపౌం డ్ బో పంపిణీ చేశారు. రామగుండంకు చెందిన ధీరజ్రావు జాతీయస్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన నేప థ్యంలో తనకు కాంపౌండ్ బో కావాలని కలెక్టర్కు దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు పరిశీలించిన కలెక్టర్ విద్యార్థికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్ము రోజు శ్రీనివాస్, పేట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి సురేందర్, ధీరజ్రావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనధికారిక సెక్యూరిటీ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోండి

-సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ

సోమాజిగూడ : రాష్ట్రంలో అనధికారికంగా కొనసాగుతున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, చైర్మన్ డి ఎస్ రెడ్డి లు మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 840 సెక్యూరిటీ ఏజెన్సీలు ఉండగా తమ అసోసియేషన్ పరిధిలో 200 ఏజెన్సీ ఉన్నాయని చెప్పారు. ఇక ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా సెక్యూరిటీ సర్వీసెస్ అందిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల సంధ్య థియేటర్లో జరిగిన ఘటనలో అల్లు అర్జున్ కోసం పనిచేసిన బౌన్సర్లకు రాష్ట్రంలోని ఏజెన్సీలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రణాళికా బద్ధంగా జరగాల్సిన సెక్యూరిటీ సర్వీసెస్ లను ఇష్టానుసారుగా నిర్వహించడం వల్లే ప్రమాదం చోటు చేసుకున్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఘటనలో మహిళా మృతి చెందడం తీవ్ర విచారకరమని అన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీ వ్యవస్థపై నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడించిన అంశాలపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. గత ఎంతో కాలంగా ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థను క్రమబద్ధీకరిస్తూ ఒకే యూనిఫామ్ ను ఆమోదించాలని కోరుతున్నామని చెప్పారు. గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడంతో పాటు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థకు తోడ్పాటును ఇవ్వాలని కోరారు.

గురుకుల పాఠశాల భవనంపై నుండి దూకిన విద్యార్థిని

- నడుములు విరిగి రెండు నెలలుగా మంచానపడ్డ వైనం

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిదిలోని చంద్రాయణగుట్ట గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి పాఠశాల భవనంపై నుండి దూకి ఆత్మహత్య యత్నం చేసింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. టీచర్ల వేదింపులే కారణంమని విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేసారు. విద్యార్థి లావణ్య(14) కు వెన్నెముక విరిగి నడుముకు ఆపరేషన్ కావడంతో రెండు నెలలుగా మంచానికే పరిమితం అయిది. టీచర్స్ మాటలకు మనస్థాపం చెందిన లావణ్య ఈ ఘటనకు పాల్పడిందని తల్లిదండ్రుల ఆరోపణ. నువ్వు చదివి దండగ,బ్రతికి దండగా,మీ తల్లిదండ్రులకు తిండికిలేక ఇక్కడ వదిలేశాంటు తోటి విద్యార్థుల ముందు తిడుతు టీచర్స్ అవహేళన చేశారు. మనస్థాపంతో పాఠశాల భవనం రెండవ అంతస్తు నుండి దూకింది. నవంబరు 9న ఘటన గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు 25-11-2024 డిస్చార్జ్ అయింది. నడుముకు ఆపరేషన్ చేసిన ఫలితం లేదు,కాళు కదలడం లేదంటు తల్లిదండ్రుల ఆవేదన లో వున్నారు. తమ కూతురి పరిస్థితికి కారణమైన గురుకుల పాఠశాల టీచర్లపై చర్యలు తీసుకోవాలని తండ్రి నాగరాజు ఈ నెల 27 న ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు. మహబూబ్ నగర్ జిల్లా హన్వడ మండలం చిన్నదార్ పల్లి గ్రామాని చెందిన లావణ్య, రెండు నెలలుగా కదలలేని స్థితిలో లావణ్య మంచానికే పరిమితమైంది.

రోడ్ నిబంధనలు పాటించండి

విశాఖపట్నం : సమాజ శ్రేయస్సే ప్రధా న లక్ష్యంతో తమ శాఖ నిరంతరం పని చేస్తోందని విశాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆదినారా యణ తెలిపారు.విశాఖలో రవాణా శాఖ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ... 44వేల లైసెన్సు లు రద్దు, 1లక్షాకు పైగా కేసులు నమోదు చేయడం జరిగిందని, లైసె న్సులు లేకుండా వాహనం నపిడితే విచారణ జరిపి తగిన చర్యలు చెప దుతున్నామని, నిబంధనలు అతి క్రమిస్తే మరింత కఠినంగా వ్యవహ రిస్తామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు పడపంతో ప్ర మాదాలు జరుగుతున్నామని, యువత గంజాయి బారిన పడి భవిష్యత్ ను నాశనం చేసుకుంటు న్నారని అన్నారు. తల్లితండ్రులు వారి పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,లైసెన్సు లేని వ్యక్తులకు వాహనాలను అప్పగించరాదని సూచించారు.

వైకుంఠ ఏకాదశికి భారీగా ఏర్పాట్లు

తిరుమల : తిరుమలలో వైకుంఠ ఏకాదశికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఈవో స్పష్టం చేశారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని చెప్పారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2025 జనవరి 10 నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. జనవరి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు ఈ అవకాశం ఉంటుంది. ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఆలయన ఈవో జె.శ్యామల రావు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి కీలక విషయాలను వెల్లడించారు. అన్నిరకాల ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దవుతాయని చెప్పారు. ఈవో చెప్పిన ముఖ్య విషయాలు ఇక్కడ చూడండి?

దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తారు. ఆన్లైన్లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు.

సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు.

ఆఫ్లైన్లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఇస్తారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు.

జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు. తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు.

భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తారు.

దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.

భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఈ 10 రోజులలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు, అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది.

జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిది లో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

మళ్లీ మహాప్రస్థానం అంబులెన్స్

విజయవాడ : ఏపీలో ఆ కష్టాలకు ఇక చెల్లు. మనిషి మరణంలోనూ, తప్పని తిప్పలు కోకొల్లలు. మృతదేహాలను బైక్ పై, ఎద్దుల బండిపై, లేకుంటే ఒక్కరే ఎత్తుకొని తీసుకుపోయిన సంధర్భాలు ఎన్నో ఎన్నెన్నో మనకు కనిపిస్తాయి. ఆ కష్టాలకు చెక్ పెట్టేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో మృతువు సమయంలోనూ, ఆర్థిక భారం మోయలేని కుటుంబాలకు ఊపిరి అందినట్లే.వైద్యశాలలో ఎవరైనా మరణిస్తే, ఆ మృతదేహాన్ని ఇంటికి తరలించాలంటే జేబులో డబ్బులు ఉండాలి. అంతేకాదు మృతదేహం అనగానే, భారీ మొత్తం చెల్లించుకోవాలి. ఇక పేద కుటుంబీకులైతే, ఆ బాధ వర్ణనాతీతం. ఓ వైపు కుటుంబంలోని వ్యక్తి మృతి, మరోవైపు చేతిలో చిల్లిగవ్వ లేక ఎందరో కన్నీరు కార్చిన ఘటనలు కూడా ఉన్నాయి. కొందరు స్వయంగా మోసుకెళ్లిన ఘటనలు ఉండగా, మరికొందరు బైక్స్ పై, సైకిళ్లపై కూడా మృతదేహాలను తీసుకెళ్లిన రోజులు ఉన్నాయి. ఈ కష్టాలను గుర్తించిన ప్రభుత్వం మరోమారు మహాప్రస్థానం అంబులెన్స్ లను ప్రవేశపెట్టింది.2014-19 టీడీపీ పరిపాలన కాలంలో మహా ప్రస్థానం అంబులెన్స్ పథకానికి శ్రీకారం చుట్టారు. ఆ తరువాత అనివార్య కారణాల వల్ల పథకం అమలు కాలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం, ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వెంటనే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు మహా ప్రస్థానం అంబులెన్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు.

వెంటనే పథకం అమలులోకి రావాలని నిర్ణయించిన ఏపీ సర్కార్, ఏడాదికి వీటి నిర్వహణకు రూ. 9.54 కోట్లు ఖర్చు పెట్టనుంది.అసలే మనిషి చనిపోయిన సమయంలో పడే రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే వైద్యశాల నుండి మృతదేహాలను తరలించేందుకు కేవలం ఒక్క 108 కాల్ తో మహా ప్రస్థానం వాహనం ముందుకు రానుంది. దీనితో డబ్బులు అధికంగా వసూలు చేసే, అంబులెన్స్ సామ్రాజ్యానికి కొంత చెక్ పెట్టినట్లు చెప్పవచ్చు. మొత్తం మీద మహా ప్రస్థానం అంబులెన్స్ స్కీమ్ మంచిదేనంటున్నారు ఏపీ ప్రజలు.

అమాయకులపై సైబర్ వల

'దడ' పుట్టించిన భూకబ్జా కేసులు, అరెస్టులు - 23 మందిపై కొత్తగా రౌడీషీట్లు...

- ఆగని రోడ్డు ప్రమాదాలు - తగ్గిన హత్యలు, దోపిడీలు, చెయిన్స్నాచింగ్లు

- ఏడాదిలో 18,623 కేసులు నమోదు - డయల్ 100కు 46,191 ఫిర్యాదులు



కరీంనగర్: పోలీస్ కమిషనరేట్లో ఏడాది కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయి డబ్బులు పోగొట్టుకున్న బాధితులు విలవిలలాడిపోయారు. సైబర్ నేరాలతోపాటు భూకబ్జాలు, చిట్ఫండ్స్ మోసాలు, జాబ్ ఫ్రాడ్ వంటి ఆర్థికపరమైన నేరాలు పెరిగాయి. వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో సైబర్ నేరగాళ్ల వలకు చిక్కుకున్నారు. భూకబ్జాలకు సంబంధించిన బాధితులు వేల సంఖ్యలో ఉండడాన్ని గ్రహించిన సీపీ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఈవోడబ్ల్యూ) ఏర్పాటు చేసి భూకబ్జాలకు పాల్పడిన రౌడీ షీటర్లు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను కటకటాల్లోకి పంపించారు. భూకబ్జాదారుల్లో దడను పుట్టించారు. గంజాయి అమ్మకాలు, రవాణా పెరిగింది. కమిషనరేట్ వ్యాప్తంగా గంజాయి రక్కసి జెడలు విప్పింది. పట్టణాలతోపాటు, గ్రామాల్లో దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడిన 23 మందిపై కమిషనరేట్ పోలీసులు రౌడీషీట్లు తెరిచారు. గత ఏడాదికంటే రోడ్డు ప్రమాదాలు కొంతమేరకు తగ్గినప్పటికీ ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. కమిషనరేట్ వ్యాప్తంగా ఏడాది కాలంలో హత్యలు, దోపిడీ, చెయిన్స్నాచింగ్లు తగ్గాయి. కమిషనరేట్ వ్యాప్తంగా 18,625 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది 14,296 ఫిర్యాదులు రాగా, ఈ ఏడాది 4,329 ఫిర్యాదులు పెరిగాయి.

- 2024లో కమిషనరేట్ వ్యాప్తంగా 18,625 ఫిర్యాదులు అందాయి. వీటిలో ఫైనాన్స్ సంబందించినవి 23 శాతం, శారీరక నేరాలు 11, రోడ్డు ప్రమాదాలు ఐదు, ఇతరాలు 61 శాతం ఉన్నాయి.
- ఈ యేడు 3,121 ఫిర్యాదులు అందాయి. ఇందులో భూమికి సంబందించినవి 57 శాతం కాగా, కుటుంబానికి సంబంధించినవి ఏడు, మోసాలవి 16 , ఇతరలు 20 శాతం ఉన్నాయి.
- కమీషనరేట్ వ్యాప్తంగా 7,027(ఎఫ్ఐఆర్) కేసులు నమోదు కాగా 5,180 కేసుల్లో విచారణ పూర్తి అరుంది.
- ఈ సంవత్సరం ఆర్థిక నేరాలకు సంబంధించి 726 కేసులు నమోదు కాగా, ఇందులో సైబర్ నేరాలు 46 శాతం, భూమికి సంబంధించిన నేరాలు 15 శాతం, నగదుకు సంబంధించి 8 శాతం, చిట్ఫండ్స్కు సంబంధించి 7 శాతాం, జాబ్ ఫ్రాడ్ సంబంధించి 5 శాతం ఉన్నాయి.
- కమిషనరేట్ వ్యాప్తంగా అల్లర్లకు సంబంధించి 14 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర తగ్గాయి. రాబరీ, డెకాయిటీ (దోపిడి) కేసులు 38 శాతం తగ్గాయి. ఈసారి ఐదు కేసులు నమోదయ్యాయి. 14 కేసులు హత్య కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోలిస్తే హత్యకేసులు 33 శాతం తగ్గాయి. ఏడు చైన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోలిస్తే 30 శాతం తగ్గాయి,
- కమిషనరేట్ వ్యాప్తంగా 184 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయ్యాయి.

సైబర్ నేరాల ఫిర్యాదులు...

సైబర్ నేరాలకు సబంధించి 2,282 ఫిర్యాదులు అందాయి. 270 కేసులు నమోదయ్యాయి. 233 కేసుల్లో బాధితులు కోల్పోయిన 9.87కోట్ల రూపాయలు పుట్ ఆన్ హోల్డ్లో ఉంచగలిగారు. 2024 సంవత్సరానికి గాను 2.57 కోట్ల రూపాయలు బాధితులకు అప్పగించేందుకు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందారు.

భూమి సంబంధిత కేసులు...

కమిషనరేట్ వ్యాప్తంగా భూతగాదాలకు సంబందించి, నకిలీ పత్రాలు సృష్టించి భూమి కాజేసిన ఘటనల్లో 113 కేసులు నమోదయ్యాయి. 179 మంది అరెస్ట్ అయ్యారు. ఇందులో 60 కేసులు నకిలీ సరిహద్దులు సృష్టించినందుకు నమోదు అయ్యాయి. చిట్ ఫండ్ మోసాలకు సంబంధించి 50 కేసులు నమోదై 9 మంది చిట్ఫండ్ డైరక్టర్లతో సహా 16 మందిని అరెస్ట్ చేశారు. జాబ్ ఫ్రాడ్ మోసాలకు సంబంధించి 33 కేసులు నమోదై, 27 మందిని అరెస్ట్ చేశారు. ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గాను 610 కేసులు నమోదై 1,198 మంది అరెస్ట్ చేసి, 797 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

- గంజాయికి సంబంధించి 39 కేసులు నమోదు చేసి 85 మందిని అరెస్టు చేసి 128 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 91మందిపై జూదం కేసులు నమోదు చేసి 593మందిని అరెస్టు చేశారు.

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి పోలీసులు 99 కేసులు నమోదు చేసి 189మందిని అరెస్టు చేశారు. 96వాహనాలను స్వాదీనం చేసుకుని 4,289 క్వింటాళ్ల బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. - అక్రమ మద్యానికి సబంధించి 360 కేసులు నమోదు చేసి 4,257 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

- కమిషనరేట్ వ్యాప్తంగా 6005 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి 147 మందిని జైలుకు పంపించారు. నంబర్ ప్లేట్స్ లేని 1,281 వాహనాలను పట్టుకున్నారు. 195 మంది మైనర్లు వాహవానలు నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

వివిధ విద్యాసంస్థల్లో 56 యాంటీ డ్రగ్స్ సమావేశాలు నిర్వహించి 158 యాండీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ యేడాది పలు నేరాల్లో నిందితులుగా ఉన్న 23 మందిపై రౌడీషీట్లు తెరిచారు. కమిషనరేట్ వ్యాప్తంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న 23 మంది ప్రాణాలను వివిధ సందర్భాల్లో పోలీసులు కాపాడారు. రెండు ఘటనల్లో బాదితులు పోగొట్టుకున్న 20తులాల బంగారు ఆభరణాలను గుర్తించి అప్పగించారు. ఐదు కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడింది.

మంత్రి కందుల దుర్గేష్ చొరవతో మార్టేరు- ప్రక్కిలంక రహదారి మరమ్మతుల పనులు ప్రారంభం

రాజమహేంద్రవరం/నిడదవోలు: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం గుండా వెళ్లే మార్టేరు – ప్రక్కిలంక రహదారి మరమ్మతుల పనులు ప్రారంభమై శరవేగంగా సాగుతున్నాయి. తీపర్రు వంతెన నుండి కాపవరం, మునిపల్లి వరకు పనులు మొదలయ్యాయి. 12.7 కి.మీల పొడవైన రహదారిపై గుంతలు పూడ్చేందుకు ఇప్పటికే రూ. రూ. 1.17 కోట్ల నిధులు మంజూరు అయినప్పటికీ కాంట్రాక్టర్ లు ఎవరూ టెండర్ లో పాల్గొనడానికి ముందుకు రాకపోవడంతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి రహదారి పనులను ప్రారంభించేందుకు కృషి చేశారు. ఆ రహదారిపై రాకపోకలు సాగించాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని, తరుచూ ప్రమాదాలకు కారణమైన ఆ రహదారి పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్న ప్రజల విన్నపం మేరకు స్పందించిన మంత్రి దుర్గేష్ వెంటనే పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా రహదారి అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్ అండ్ బి శాఖ మాత్యులు బి.సి. జనార్ధన్ రెడ్డికి మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పనులు శరవేగంగా సాగుతుండటంతో స్థానిక ప్రజానీకం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అడిగిన వెంటనే తమ మొర ఆలకించి పనుల ప్రారంభానికి చొరవ చూపించిన మంత్రి దుర్గేష్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహ ధారుఢ్య పరీక్షలు

కాకినాడ : కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్లో సోమవారం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహ ధారుఢ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు యొక్క నియమ నిభ0ధనలకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కొనసాగుతోంది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అత్యంత పారదర్శకంగా దేహధారుడ్య పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ తెలియచేశారు.పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలలో భాగంగా బయోమెట్రిక్, 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షల నిర్వహణ మరియు డాక్యుమెంట్ వెరిఫికేషన్ మొదలగు పరీక్షలు నిర్వహిస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షల కి 7,782 అభ్యర్థులు హాజరవుతున్నారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొదలుకుని, వారు దేహదారుడ్య పరీక్షలు ముగించుకుని మైదానం నుండి తిరిగి వెళ్ళే వరకూ వారికి అర్థమయ్యే రీతిలో ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, అభ్యర్థుల కొరకు ఎమర్జెన్సీ మెడికల్ బృందాన్ని, అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచామని ఎస్పి తెలియజేసారు.మైదానంలోకి అడుగుపెట్టిన వెంటనే అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు, ఛాతీ మరియు ఎత్తు -కొలతలు చూచుటకు, తరువాత దేహదారుడ్య పరీక్షలు నిర్వహించుటకు విధులు కేటాయించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏ విధంగా విధులు నిర్వర్తించాలో తగిన సూచనలు చేసామన్నారు.

యువకుడి ఆత్మహత్య, బంధువుల అందోళన

ఆదిలాబాద్ : నేరడిగొండ మండలం బుద్ధికొండా గ్రామం లో సాయిచరణ్ (22) అనే యువకుడు ఊరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వీడిసి పెద్దల వేధింపులతోనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని బంధువుల ఆరోపణ. వేధింపులకు గురి చేసిన వీడిసి పెద్దలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుద్ధికొండ రహదారిపై మృతుడి బంధువులు బైటాయించారు. కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ చెప్పడంతో ఆందోళనను విరమించారు.

జీవో 85 ను ఎత్తివేయాలని చూస్తున్నారు

వైఎస్ఆర్సిపి నేత జూపూడి ప్రభాకర్

హైదరాబాద్ : 2019-24 మధ్యలో వైఎస్ఆర్సిపి తీసుకున్నా అనేక సంస్కరణలలో భాగంగా విద్యా విధానాన్ని మార్చాలనుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యలు వస్తున్న మార్పులలో భాగంగా ప్రపంచం తో పోటీ పడాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం జరిగిందని వైఎస్ఆర్సిపి నాయకులు జూపూడి ప్రభాకర్అన్నారు. విద్యావంతులు, డబ్బు గలవారు తమ పిల్లలను ప్రైవేటు కాన్వెంట్లలో చదివివించి ప్రపంచంతో పోటీ పడేలాగా తీర్చిదిద్దుతున్నారు. అయితే పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఒకటి చదివేవారు కూడా ఆ స్థాయిలో రాణించాలని సదుద్దేశంతో వైఎస్సార్సీపీ పార్టీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ని ప్రవేశపెట్టడం జరిగింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పార్టీ వారు ఇంగ్లీష్ మీడియం బదులు తెలుగు మీడియం కావాలి అని అనేక విధాలుగా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న టిడిపి పార్టీ పెద్దలు, సంఘంలో ఉన్నత స్థితిలో ఉన్న కొంతమంది జీవో 85 ను ఎత్తివేయాలని కోరుతున్నారు ఇది ఎంతవరకు సబబు అని నేను అడుగుతున్నానని అన్నారు. అంటే పేద బడుగు బలహీన వర్గాలు, దళితులు అట్టడుగు వర్గాలు ఎప్పుడు మీ దగ్గర చాకిలేట్ చేసేవారుగా ఉండాలా. వారు ఎన్నటికీ కావాలంటే పైకి రావద్దు అనే దురుద్దేశంతో మీరు చేస్తున్న ఈ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారు. ఇష్టం ఉన్నవాళ్లే ఇంగ్లీష్ మీడియంలో చేర్చండి అని జీవో 85లో చాలా స్పష్టంగా రాసి ఉంది. నేను అడుగుతున్నాను ఏంటి మీ పిల్లలు మాత్రమే ప్రపంచ స్థాయిలో రాణించాలి పేద వర్గాల పిల్లలు మాత్రం అట్టడుగుకు అణిచివేయబడాలా? ఈరోజు ఇంగ్లీష్ వచ్చిన వారే ఎక్కడైనా రాణించగలుగుతున్నారు. ఎంత చదువుకున్నా ఎంత మెరిట్ స్టూడెంట్ అయిన కూడా ఇంగ్లీష్ రాకపోతే వెనుకబడి పోతున్నారనే సత్యం మీకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రపంచ స్థాయిలో పేదవారి పిల్లలను తీర్చేదిద్దాలనుకున్న జగన్మోహన్ రెడ్డి ఎక్కడ? బడుగు బలహీనవర్గాలను అట్టడుగు స్థాయికి తొక్కేయాలనుకునే మీ ఫ్యూడలిజం ఎక్కడ అని అన్నారు.

సింగిల్ యూజ్ కారీ బ్యాగులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం

తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబెర్ సెక్రటరీ రవి గుగులోతు

హైదరాబాద్ : నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు సమాజంలో పెద్ద ఎత్తున వస్తూ వ్యవస్థను తీవ్రమైన ఇబ్బందులకు, నష్టానికి గురి చేస్తున్నాయని, వాటిని నియంత్రించే చర్యలు చేపట్టాలని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య సోమవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్య కార్యదర్శి రవి గుగులోతు ను కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో స్థానికంగా నిర్వహించే వారాంతపు సంతల్లో ఈ ప్లాస్టిక్ వినిమయం భయపెడుతోందని, అంతేగాక అనేకమంది చిరువ్యాపారులు పెద్దస్థాయిలో వీటి వాడకాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. అంతేగాక సరైన నిర్వహణ లేక గ్రామాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కొండల్లా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని, పలు చోట్ల దహనం జరుగుతున్న వైనం మా సంస్థ గుర్తించిందని కార్యదర్శి దృష్టికి తీసుకుపోయారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన పొల్యూషన్ బోర్డు కార్యదర్శి ... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా. ..కౌన్సిల్ ముద్రణ చేస్తున్న " ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్ " మాసపత్రిక సంచికను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ఎల్లారెడ్డి జనవరి 01 ప్రజా కలం ప్రతినిధి : అడవి పందులు ఎదురుగా వచ్చి బైక్ను ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన

మంగళవారం రాత్రి ఎల్లారెడ్డి మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మత్తమాల గ్రామానికి చెందిన రావెల్లి మైసా గౌడ్ (52), అతని భార్య పద్మ గత నెల తేదీ 31 వ తేదిన మత్తమాల గ్రామం నుండి ఎల్లారెడ్డికి బైక్ పై వెళ్తున్నారు. మార్గమధ్యలో మత్తమాల గ్రామం సమీపంలో గల సబ్ స్టేషన్ వద్ద రోడ్డుపైకి ఒక్కసారిగా అడవి పందులు వచ్చి మైసా గౌడ్, పద్మ ప్రయాణిస్తున్న బైక్ నీ ఢీకొట్టడంతో వారిరువురు ఒక్కసారిగా కింద పడ్డారు. ఈ ప్రమాదంలో మైస గౌడ్ తలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించారు. మృతుని అన్న కొడుకు అయిన రావెల్లి సాయా గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలి

పార్వతీపురం: ఏపీఎస్ ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై అక్రమ సస్పెన్షన్లను రద్దు చేసి, విధుల్లోకి తీసుకోవాలని పార్వతీపురం ఎంప్లాయిస్ యూని యన్ మన్యం జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు స్థానిక డిపో గేటు వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్లను పూర్తిగా అమలు చేయాలన్నా రు. ఇటీవల ఇచ్చిన బదిలీ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. బస్సుల రన్నింగ్ టైములకు సరిపోని రూట్లలో సమగ్ర సర్వేలు జరిపి కచ్చితమైన టైములతో షెడ్యూలు అమలు పరచాలన్నారు. వర్క్షాపుల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారించాలని, డ్రైవర్, కండక్టర్ డ్యూటీ చార్జులు అవసరమైనటువంటి డిపోల్లో తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగస్తులకు రావాల్సిన ఇంక్రిమెంట్లు, పదవీ విరమణ, చనిపోయి న వారికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని ఆయా డిపోల్లో గల గ్యారేజీ ఉద్యోగస్థుల సమస్యలను పరిష్క రించి, వారికి అవసరమైన పరికరాలను పంపిణీ చేయాలన్నారు. అధికా రులు, సూపర్వైజర్ల ఏకపక్ష నిర్ణయాలపై తగు విచారణ జరిపి న్యా యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ టీవీ నాయుడు, డిపో సెక్రటరీ నర్సింగరావు, నాయకులు పీఎల్ నాయుడు, జి.శ్రీనివాస్, శంకర్, టీకేఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వజ్రపుకొత్తూరు : క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుం దని, విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పూండి-గోవిందపురం హైస్కూ ల్లో నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీలను ప్రారంభించారు. ఆసక్తి ఉన్న క్రీడను ఎం చుకుని అందులో తర్ఫీదు పొంది మంచి ప్రతిభ కనబరచాలన్నారు. అంత కు ముందు మాజీ ప్రధా ని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటించారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడా కారుల్లో స్ఫూర్తిని పెంపొందించారు. విద్యార్థులు ప్రదర్శిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డెరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ జి.వసంతస్వామి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, హెచ్ఎం హరిబాబు, పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలివ్వండి

పలాస : కాశీబుగ్గ ఎల్సీ గేటు ఫ్లైఓవర్ నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశించారు. సూదికొండ కాలనీలో ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి నిర్వాసితుడికి ఇంటి స్థలం మంజూరు చేయాలని, బ్రిడ్జి నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇప్పటికే ఇవ్వడం జరిగిందని, ఇంకా పెండింగ్లో ఉన్న వారికి త్వరలో పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే బ్రిడ్జి నిర్మాణం ఆలస్యమైందని, పట్టాలిచ్చిన తరువాత ఆ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంత స్థలాన్ని కేటాయించారు, నిర్వాసితులెంతమంది తదితర అంశాలను తహసీల్దార్ టి.కల్యాణ చక్రవర్తిని అడిగి తెలుసుకున్నారు. అనం తరం శ్మశానవాటికకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూ రావు, సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, టంకాల రవిశంకర్గుప్తా, జోగ మల్లి, ఎ.రామకృష్ణ, చంద్రశేఖర్ త్యాడి, సర్వేయర్ వి.గిరి పాల్గొన్నారు.

మరో వివాదంలో మంచు విష్ణు సిబ్బంది

రంగారెడ్డి : కుటుంబ వివాదాలలో తలమునకలైన మంచు కుటుంబం మరో సారి రోడ్డున పడింది. జల్ పల్లి లోని అడవిలో మంచు విష్ణు సిబ్బంది వేట కొనసాగించిన వైనం బట్టబయలయింది. విష్ణు సిబ్బంది అడవి పందులను వేటాడారు. మేనేజర్ కిరణ్ చిట్ట అడవిలోకి వెళ్లి అడవి పందులను వేటాడి తీసుకువెళ్లాడు. వేటాడిన అడవి పందిని బంధించి ఎలక్ట్రిషన్ దేవేంద్ర ప్రసాద్ తీసుకెళ్లాడు. మంచు మనోజ్, ఇద్దరి చర్యలను తప్పుపడుతూ పలుమార్లు అభ్యంతరం చెప్పినట్లు సమాచారం. అడవిలోకి వెళ్లి పందులను వేటాడొద్దని హెచ్చరించినా, మేనేజర్, ఎలక్ట్రిషన్ పట్టించుకోలేదు. అడవి పందులను బంధించి తీసుకెళ్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులకు జీతాలు చెల్లించారు

హైదరాబాద్ : పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని మాజీ మంత్రి హరీష్ రావుఅన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6000 మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం సిగ్గుచేటు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

కూరగాయల వ్యాపారి దారుణ హత్య

తిరుపతి : తిరుపతి నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్లో ఒక కూరగాయల వ్యాపారి ని హత్య చేసారు. కత్తిపోట్లకు గురైన వ్యక్తి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు. మృతుడు కలికిరి కి చెందిన కూరగాయల వ్యాపారి అజమతుల్లా (38)గా పోలీసులు గుర్తించారు. హత్య చేసిన వ్యక్తి నిమ్మకాయల వీధికి చెందిన రుద్ర, అతని కుమారులు యశ్వంత్ కళ్యాణ్ లు. మృతుడికి ఇవ్వవలసిన చిన్నపాటి అప్పు కోసం గొడవపడి హత్య చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. హంతకుడు తో పాటు ఇరువురు కుమారులను, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

తెలంగాణలో టీడీపీ విస్తరణ సాధ్యమేనా ?

హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ తెలంగాణాలో పార్టీని మళ్లీ విస్తరించి పటిష్టం చేయాలని చూస్తోంది. టీడీపీ అధినేత చంద్రబాబుకు తెలంగాణా మీద ఎపుడూ ఆ కోరిక ఉంటూనే ఉంది. ఎందుకు అంటే ఆయన ఉమ్మడి ఏపీకి తొమ్మిదేళ్ళ పాటు సీఎం గా పనిచేశారు. తెలంగాణాను ఎంతగానో అభివృద్ధి చేశారు. ప్రత్యేకించి సైబరాబాద్ సృష్టికర్తగా కూడా ఉన్నారు. అందువల్ల చంద్రబాబుకు తెలంగాణా ప్రజల మీద అక్కడ పార్టీ విస్తరణ మీద ఆశలు చాలా ఉన్నాయి. అందుకే ఆయన ఇటీవల పనిగట్టుకుని మరీ ప్రశాంత్ కిశోర్ టీం తో సర్వే చేయించారు అని అంటున్నారు. పార్టీ అక్కడ విస్తరించేందుకు గల అవకాశాలు ఏ మాత్రం ఉన్నాయని ఆయన ఆలోచిస్తున్నారు అంటున్నారు. అయితే ఈ సర్వేలో కీలక విషయాలు బయటకు వచ్చాయని చెబుతున్నారు. అవేంటి అంటే తెలంగాణాలో ఈ రోజుకీ టీడీపీకి అభిమానులు ఉన్నారు. బాబు మంచి ముఖ్యమంత్రి అని మెచ్చుకునే జనాలు కూడా ఉన్నారని అంటున్నారు. అలాగే టీడీపీకి కొన్ని చోట్ల క్యాడర్ అయితే ఉంది. కానీ ఎక్కడ చూసినా నడిపించే నాయకత్వం అయితే లేదు అని అంటున్నారు. నియోజకవర్గాల స్థాయిలో బలమైన నేతలు అయితే మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో లేరు అని అంటున్నారు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దిగాలని టీడీపీ భావిస్తోంది అంటున్నారు. 2025 లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ

కి అభ్యర్థులను పెట్టడం ద్వారా టీడీపీకి పట్టు ఉన్న ఖమ్మం, హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ వంటి జిల్లాలలో ఎన్నో కొన్ని సీట్లు గెలుచుకుంటే క్షేత్ర స్థాయిలో పటిష్టమైన నాయకత్వం ఏర్పాటు అవుతుందని ఆ మీదట 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ బలపడుతుందని టీడీపీ అధినాయకత్వం విశ్వసిస్తోంది. అయితే తెలంగాణాలో టీడీపీ పట్ల జనంలో అభిమానం ఉన్నప్పటికి అవి ఓట్లు కింద కన్వర్ట్ కావడం అంటే అంత సులువుగా జరిగే పని కాదని అంటున్నారు. తెలంగాణా ఏర్పాటు అయింతే స్థానికంగా పాలించుకోవాలన్న నినాదంతో అని గుర్తు చేస్తున్నారు. టీడీపీకిఅధినాయక్త్వం ఆంధ్రా నుంచి ఉంది. అందువల్ల ఆ పార్టీ ఎదుగుదలకు అదే మూలమైన అవరోధంగా మారుతుంది అని అంటున్నారు. అయితే టీడీపీని జాతీయ పార్టీగా ప్రకటించుకున్నారు. పైగా బ్రహ్మాండమైన పార్టీ ఆఫీసు ఈ రోజుకీ హైదరాబాద్ నడిబొడ్డున ఉంది. దాంతో పాటు వంద అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నారు. ఎన్టీఆర్ సమాధి కూడా హైదరాబాద్ లోనే ఉంది. వీటిని అన్నింటికీదృష్టిలో ఉంచుకుని టీడీపీ రాజకీయంగా ఎంతో కొంత అక్కడ ఉనికి కోసం ప్రయత్నం చేయాల్సిందే అని అంటున్నారు. కానీ తెలంగాణాలో అధికారం అయితే స్థానికంగా ఉన్న తెలంగాణా వాదులకు తప్ప ఏపీ మూలాలు ఉన్న నాయకత్వ పార్టీలకు ఎప్పటికీ దక్కదు అన్నది ఒక కఠినమైన విశ్లేషణ అని అంటున్నారు. అయితే పొత్తు రాజకీయాలలో సంకీర్ణ యుగంలో ఎంతో కొంత టీడీపీకి మేలుజరగకపోతుందా అన్నదే టీడీపీ పెద్దల ఆలోచనగా ఉంది అని అంటున్నారు. చూడాలి మరి టీడీపీది ఆశనాలేక అత్యాశనాలేక వృధా ప్రయాసనాఅన్నది కాలమేతేల్చి చెప్పనుంది.

మెదక్ జిల్లాలో పోలీసుల ఆత్మహత్యలు

మెదక్ : మెదక్జిల్లాలో పోలీస్ శాఖలో సూసైడ్స్ ఆగడం లేదు. ఎస్సై, కానిస్టేబుల్ ఉదంతం మరువక ముందే మరో ఇద్దరు కానిస్టేబుల్స్ ఆదివారం ఆత్మహత్యలకు పాల్పడ్డారు.మెదక్ జిల్లా కొల్చారం పోలీసెస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా పనిచేస్తున్న కాటూరి సాయికుమార్ స్టేషన్ ఆవరణలోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి భార్య శైలజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఏపీకి చెందిన సాయికుమార్ 1992లో పోలీస్ శాఖలో ఉద్యోగంలో చేరాడు. అప్పటి నుంచి నర్సాపూర్లో నివాసం ఉంటున్నారు.సాయికుమార్కు ఇద్దరు కుమార్తెలు కాగా వారిద్దరికి వివాహాలు జరిగాయి. కొల్చారం పట్టణానికి చెందిన దివ్య అనే మహిళతో ఇటీవల సాయికుమార్కు పరి చయం ఏర్పడటంతో ఇద్దరూ ఫోన్లో మాట్లాడు కునేవారు. ఇది తెలిసిన మహిళ భర్త శివకుమార్, అల్లుడు కిరణ్ కుమార్లు సాయికుమార్ను డబ్బు కోసం వేధిస్తున్నారు.దివ్యను సాయికుమార్ వేధిస్తున్నాడని ఇటీవల ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదం తీవ్రమైతే పరువు పోతుందని సాయికుమార్ ఆందోళన చెందాడు. శనివారం విధులకు హాజరైన ఆయన ఆదివారం మార్నింగ్ బయటకు వెళ్లి పనిచేసే స్టేషన్కు వచ్చారు. చనిపోతున్నానంటూ కుటుంబ సభ్యులకు ఫోన్లో సమాచారం ఇచ్చి స్టేషన్ ఆవరణలో ఖాళీగా ఉన్న క్వార్టర్ వద్ద చెట్టుకు ఉరి వేసుకున్నారు. కుటుంబ సభ్యుల సమాచారంతో పోలీసులు సాయికుమార్ కోసం గాలించారు. క్వార్టర్ల వెనుక వైపు చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారుఆంధ్రప్రదేశ్లోని బాపట్ల జిల్లా రేపల్లె ప్రాంతానికి చెందిన సాయికుమార్ కుటుంబం మూడుదశాబ్దాలుగా నర్సాపూర్లో స్థిరపడింది. 1992లో ఉద్యోగంలో చేరారు. ఏడాది క్రితం కొడిపల్లి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై కొల్చారం వచ్చారు. 3 రోజుల కిందట కామారెడ్డిలో మృతిచెందిన ఎస్సై సాయికుమార్ కూడా కొల్చారం గ్రామస్తుడే కావడం అందరిని విషాదంలో నింపింది.భారీగా ఆదాయం వస్తుందనే నమ్మకంతో ఆన్లైన్లో అప్పులు చేసి రూ.25లక్షల పెట్టుబడులు పెట్టిన కానిస్టేబుల్ మోసపోయానని తెలిసి అప్పులు తీర్చలేననే భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనతో పాటు భార్యా పిల్లలకు విషం తాగించాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగ న్నపేటకు చెందిన బండారి బాలకృష్ణ తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ కానిస్టేబుల్గా పనిచేస్తున్నారు.బాలకృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విధులకు హాజరై ఇంటికి వచ్చిన బాలకృష్ణ ఆందోళనగా ఉండటంతో భార్య ఆరా తీసింది. బాలకృష్ణ 15 రోజుల క్రితం అప్పులు చేసి.. మహారాష్ట్రకు చెందిన గుర్తు తెలియని కంపెనీలో విడతల వారీగా రూ. 25 లక్షలు పెట్టుబడి పెట్టాడు. తరువాత కంపెనీ నిర్వాహకులు స్పందించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించి బాలకృష్ణ ఆందోళనకు గురయ్యాడు.అధిక లాభాల మీదఆశతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేదని, అంతా కలిసి చనిపో దామని భార్యను ఒప్పించాడు. శనివారం రాత్రి పడుకునే ముందు టీలో ఎలుకల మందు కలిపి భార్యతో కలిపి పిల్లలకు తాగించి తాను కూడా తాగారు. ఆ తర్వాత అంతా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు స్పృహలోకి వచ్చిన బాలకృష్ణ ఉరి వేసుకుని ఉసురు తీసుకున్నారు. ఆయన భార్య సమీప బంధువులకు ఫోన్ చేయడంతో వారు వచ్చి ఆసుపత్రికి తరలించారు. బాలకృష్ణ భార్య, పిల్లలను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు.

నిరుద్యోగుల తరుపున పోరాడుతాం

- కేంద్ర మంత్రి బండి సంజయ్కుమార్

భగత్నగర్ : నిరుద్యోగుల తరుపున బీజేపీ పోరాటం చేస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కుమార్ అన్నారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో దీన్ దయాల్ కోచింగ్ సెంటర్లో చదువుకుని ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు మాట్లాడుతూ బండి సంజయ్ సహకారంతోనే ఉద్యోగాలు సాధించామని తెలిపారు. కార్యక్రమంలో రాగుల నగేష్, అమర్నాథ్యాదవ్, రాజశేఖర్, వెంకటేష్, కార్తిక్, ప్రియాంక పాల్గొన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కుమార్ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సమరసేన, సెక్రటరీ జబీ, జాయింట్సెక్రటరీ శ్రీకాంత్, చంద్రకళ, పబ్లిసిటి సెక్రటరీ కిరణ్, కార్యవర్గ సభ్యులు శేఖర్, భాగ్యలక్ష్మి, శ్రావ్య పాల్గొన్నారు.

బండి సంజయ్కుమార్ నగరంలోని రేకుర్తి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్రావు, అజయ్వర్మ, పొన్నాల రాములు, కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్, గోదారి నరేష్, సాయికుమార్, రవి నాయక్, రాజేష్, రావుల భాస్కరాచారి పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్: కరీంనగర్ మండలం బొమ్మకల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. ఆలయాలను సందర్శించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి మన్కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు మాడిశెట్టి సంతోష్, దాది సుధాకర్, సాయవేని సదానందం, లుబాల శ్రీనివాస్, పాశం తిరుపతి, చిందం అశోక్ పాల్గొన్నారు.

రేవంత్ ధీమాకు ఒక లెక్క ఉంది !

హైదరాబాద్ :కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఏ రకమైన ఇబ్బందులూ లేకుండా ఏడాది పాలనను పూర్తి చేసుకోవడం అన్నది తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించిన ఘనత గానే చూడాలి. ఎందుకంటే కాంగ్రెస్ అనే మహా సముద్రంలో ఎందరో నాయకులు ఉంటారు. అందరూ కాకలు తీరిన యోధులే. అంతే కాదు అందరూ పాత కాపులూ అనుభవంలో రాటు తేలిన వారే. వారి మధ్యన పట్టుమని పదేళ్ల పాటు కూడా కాంగ్రెస్ నాయకుడిగా ముద్ర లేని రేవంత్ రెడ్డి సీఎం హోదాలో నిభాయించుకుని రావడం అంటే మాటలు అయితే కానే కాదు. అయితే రేవంత్ రెడ్డికి ఇది ఎలా సాధ్యమైంది అంటే ఆయన వెనక అండగా కాంగ్రెస్ అధినాయకత్వం ఉంది. తెలంగాణాను ప్రకటించినా కూడా తమకు అధికారం దక్కకపోయింది కదా అన్న చింతలో ఉన్న కాంగ్రెస్ కి అధికారాన్ని తెచ్చి చూపించిన వారు రేవంత్ రెడ్డి. ఆయన మాస్ లీడర్. జనంలోకి వెళ్తే వారిని ఆకట్టుకునేలా మాట్లాడగల దిట్ట. అందుకే కాంగ్రెస్ ఆయనను ఏరి కోరి పీసీసీ చీఫ్ గా చేసింది. ఆ మీదట అక్కడ నుంచి సీఎం గానూ ప్రతిష్టించింది. ఈ మధ్యలో ఎందరు సీనియర్లు అలకలు పోయినా కాంగ్రెస్ అయనకే చాన్స్ అని చెప్పేసింది. ఎందుకు అంటే కేసీఆర్ లాంటి మాటకారిని దూకుడు నేతను అంతే స్థాయిలో ఎదుర్కొనే సత్తా ఉన్న వారుగా ఆయనను కాంగ్రెస్ హై కమాండ్ భావిస్తోంది. అందుకే ప్రోత్సహిస్తోంది. ఇది ఒక విధంగా రేవంత్ రెడ్డికి అదృష్టంగానే చెప్పాలి. వైఎస్సార్ తరువాత కాంగ్రెస్ సీఎంలలో ఆ మాదిరి స్వేచ్చను అందుకున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇక కాంగ్రెస్ కి దేశంలో అప్రతిహత విజయాలు కూడా ఏమీ దక్కడం లేదు. అందుకు కూడా తెలంగాణాను కెలకాలని అనుకోవడం లేదు. అది కూడా రేవంత్ రెడ్డికి ప్లస్ పాయింట్ గా మారుతోంది. ఇక రాజకీయంగా చూస్తే రేవంత్ రెడ్డి టీడీపీ నుంచి వచ్చిన వారు. ఆయనకు అక్కడ నేతలతోనూ మంచి రిలేషన్స్ ఉన్నాయి. తనకంటూ ఒక వర్గాన్ని ఆయన డెవలప్ చేసుకున్నారు. ఈ రోజున కాంగ్రెస్ ఎమ్మెల్యేల లో చూస్తే ఆయన కోసం ఉండేవారే అధికంగా కనిపిస్తారు. ఆ మీదట తెలంగాణాలో రాజకీయ సమీకరణలు కూడా రేవంత్ రెడ్డి సీఎం పదవిని కాపు కాస్తున్నాయి. ఇదే చాన్స్ దొరికితే దూసుకుని పోదామని చూస్తు న్న బీజేపీ అవసరం అయితే ఏమైనా చేస్తుంది అన్నది కాంగ్రెస్ పెద్దలకు కూడా తెలును అని అంటారు. ఏది ఏమైనప్పటికీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కి బలమైన నాయకుడిగా కనిపించారు. ఆయననే కొనసాగిస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. దాని వల్ల కాంగ్రెస్ ఇబ్బందులు పడుతుందా లేదా అన్నది భవిష్యత్తు చెబుతుంది. సినీ పరిశ్రమతో ఏ ముఖ్యమంత్రీ కూడా పెట్టుకోరు. మరీ ముఖ్యంగా చూస్తే కాంగ్రెస్ ముఖ్యమంత్రులు చాలా ఫ్రెండ్లీగా ఉంటూ వచ్చారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం గట్టిగానే ఉంటున్నారు. వారిని పిలిచి మాట్లాడినపుడు ప్రభుత్వం తరపున ప్రతిపాదనలు పెట్టారు కానీ వారి విన్నపాలను ఏ మేరకు అంగీకరించారో తెలియదు. పైగా బెనిఫిట్ షోలు లేవు అనేశారని టికెట్లు పెంపు ఉండదని చెప్పేశారని కూడా అంటున్నారు. ఇది సినీ పరిశ్రమను షాక్ లోకి నెట్టేదే అంటున్నారు. ముంగిటలో సంక్రాంతి వంటి బ్రహ్మాండమైన సీజన్ ని ఉంచుకుని ఈ విధంగా చేసుకోవడం అంటే కచ్చితంగా నష్టపోతామన్న భయం అయితే సినీ పరిశ్రమలో ఉంది. దానికి తోడు ఒక పాన్ ఇండియా హీరో అరెస్ట్, మరో పాపులర్ హీరోకి చెందిన కన్వెషన్ ని కూల్చివేయడం వంటివి కూడా చర్చకు వద్దన్నా వస్తాయనే అంటున్నారు. ఇక హైడ్రా పేరుతో

చేసిన దూకుడు కూడా సామాన్యులకు అది చేరనంత వరకే వారి చప్పట్లకు నోచుకుంది. మూసీ నది సుందరీకరణ అంటూ చేసిన ప్రయత్నాలకు బ్రేకులు పడడం వెనక సామాన్యుడి రెడ్ సిగ్నల్ ఉందని అంటున్నారు. ఇలా నిర్ణయాలు ఎపుడూ అందరినీ సంతృప్తి పరచవు. అదే విధంగా పాలన చేసినపుడు అందరినీ కలుపుకుని పోవడానికి కుదరకపోయినా ప్రయ త్నాలు అయితే చేస్తున్నట్లుగా కనిపిం చాలి. విపక్షం మీద అదే దూకుడు రాజకీయంతో రేవంత్ రెడ్డి సాగుతు న్నారు. కేటీయార్ మీద ఏసీబీ కేసు నమోదు అయినా కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి మీద విచారణ జరిపించాల నుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి తనదైన వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు అని చెప్పాలి. ఇక ఎన్టీఆర్ వంద అడుగుల విగ్రహాన్ని తెలంగాణాలో ఏర్పాటుకు స్థలం ఇస్తామని చెప్పడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణా వాదానికి మళ్లీ ఊతమిచ్చినట్లుగా ఉంటుందని కాంగ్రెస్ లో ఒక వైపు చర్చ సాగుతోంది. కానీ రేవంత్ రెడ్డి మాత్రం తన నిర్ణయా లను దూకుడుగానే తీసుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే ఆయనకు అన్నీ తెలుసు. కాంగ్రెస్ లోపలా బయటా ఏమి జరుగుతుందో తెలుసు. తెలంగాణా రాజకీయమూ తెలుసు. జాతీయ స్థాయి లో కాంగ్రెస్ రాజకీయమూ ఎన్డీయే రాజకీయమూ తెలుసు. వీటిని ఆకళింపు చేసుకున్న మీదటనే ఆయన తన స్పీడ్ ని పెంచుకుంటూ పోతున్నారు. ఆయనలో ధీమాకు ఒక లెక్క ఉంది. అది అర్థం అయిన వారికే అవుతుంది.

నలుగురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

రాజమహేంద్రవరం : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పం చాయతీ నిధుల దుర్వినియోగం చేసిన వారి విషయంలో ఉపేక్షించే పరిస్థితి ఉండదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.పంచాయతీల పరిధిలో శాని టేషన్ నిర్వహణ,విధుల్లో అలసత్వం, పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ, తదితర అంశాల ఆధారంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బిక్కవోలు మండలం తొస్సిపూడి పంచాయతీ కార్యదర్శి డి .విజయ రాజు విధుల్లో అలసత్వంగా ఉండడంపై ఎమ్మెల్యే రామ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం విజయరాజును సస్పెండ్ చేశారు. సీతానగరం మండలం రఘుదేవపురం కేఎస్.రాజశేఖర్ను నిధుల దుర్వినియోగంపై సస్పెండ్ చేశారు. పన్నుల మొత్తంలో దుర్వినియోగం చేయడంపై పొరుగు సేవల సిబ్బంది టి.లాల్కుమార్ను విధుల నుంచి తొలగించి, పంచాయతీ బిల్ కలెక్టర్ వై అర్జునుడును సస్పెండ్ చేశారు. కడియం మండలం దుళ్ళ(ప్రస్తుతం చినకొండేపూడి) పంచాయతీ కార్యదర్శి బి.సరోజారాణి విధుల్లో నిర్లక్ష్యం కారణంగా సస్పెండ్ చేశారు. తాళ్ళపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఈఎస్ రామలక్ష్మి తప్పుడు జనన ధ్రువీకరణ జారీ చేయ డంపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తొస్సిపూడి పంచాయితీ సెక్రటరీ డి.విజయరాజు స్థానంలో ఇన్ చార్జిగా ఊలపల్లి గ్రేడ్ 5 పంచాయితీ కార్యదర్శి ఎం.వీరబాబును నియమించినట్టు బిక్కవోలు ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలిపారు.

'ఎల్లంపల్లి' భూముల పరిరక్షణకు చర్యలు

అంతర్గాం,: ఎల్లంపల్లి ప్రాజెక్టు భూముల పరిరక్షణకు అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రాజెక్టు భూముల్లో అక్రమంగా చెరువులు ఏర్పాటుచేసిన వ్యక్తులపై చర్యలకు సమాయత్తం అవుతున్నారు గత కొన్ని సంవత్సరాలుగా కొందరు అక్రమార్కులు ప్రాజెక్టును ఆనుకొని ఉన్న భూములను సదరు రైతుల నుంచి లీజుకు తీసుకోవడంతో పాటు పెద్ద ఎత్తున ప్రాజెక్ట్ భూముల్లో చెరువులను ఏర్పాటుచేసి చేపల పెంపకం చేపడుతున్నారు. చెరువుల్లో నీటి అవసరాల కోసం ప్రాజెక్ట్లో పంప్ మోటార్లు ఏర్పరచుకొని నీటిని వాడుకుంటున్నారు. అలాగే సమీపంలోగల ట్రాన్స్ఫార్మర్ ద్వారా అక్రమంగా విద్యుత్తును వినియోగించుకుంటున్నా ఇన్ని రోజులుగా అటు ఎల్లంపల్లి అధికారులు కానీ, విద్యుత్ శాఖ అధికారులు కానీ స్పందించకపోవడంపై స్థానిక ప్రజల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.చేపల చెరువుల ఏర్పాటుతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి మట్టం కొలతలపై ప్రభావం చూపనున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన చేపల చెరువులను తొలగించి ఎల్లంపల్లి ప్రాజెక్టు భూములను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ నేపథ్యం ఎల్లంపల్లి అధికారులు చెరువుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అంతర్గాం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుఎల్లంపల్లి ఈఈ స్వామితెలిపారు. అదేవిధంగా అక్రమంగా విద్యుత్ను వాడుకుంటున్న చెరువుల నిర్వాహకులపై చర్యలు తీసుకొని కనెక్షన్లు తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను, ప్రాజెక్ట్ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలనిమండల తహసీల్దార్నుశాఖాపరంగా కోరినట్లు ఈఈస్వామి తెలిపారు.

ప్రజాకలం
నిజామాబాద్
గురువారం, జనవరి 2, 2025

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి

శంషాబాద్, జనవరి 01, (ప్రజా కలం)

నూతన సంవత్సరం 2025 లోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా శంషాబాద్ మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ్యులు టీ.ప్రకాష్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరికీ భగవంతుని ఆశీస్సులతో ఆర్థిక ఆరోగ్య అభివృద్ధి జరగాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దూడల వెంకటేష్ గౌడ్,నీరటి రాజు ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్,పి. ప్రవీణ్ గౌడ్, నార్సింగి ఏఎంసీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్,పాలమాకుల మాజీ ఎంపీటీసీ కొడావత్ సరిత రవీందర్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, జహంగీర్, జమీర్,శ్రీశైలం,తేజ,నర్మాడ నాయకులు శేఖర్,శ్రీను,శివాజీ,కాచారం బిక్షపతి,జూకల్ సత్యానంద్,రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,కె.నరసింహ,నీళ్ల శ్రీధర్ గౌడ్,జుర్కి రమేష్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొని ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపారు.

బిజెపి పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏకుల మల్లేష్

మహేశ్వరం, జనవరి 01, (ప్రజా కలం)

బిజెపి మండల పార్టీ పిలుపుమేరకు బూత్ కమిటీల కార్యక్రమం గుమ్మడవెల్లి గ్రామంలో తాళ్ల విష్ణు గౌడ్ (494) నాగటి రాజు (495) బిజెపి బూత్ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏకుల మల్లేష్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకుల మైలారం ఎంపీటీసీ పాండు గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతం కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని దేశంలో బిజెపి పార్టీ మరింత అభివృద్ధి చేయటం కోసం గ్రామాలలో బిజెపి పార్టీని అభివృద్ధి చేయటం మన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉంటుందన్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి సమస్య పట్ల ఉద్యమించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాణెం కాళ్ళ శ్రీశైలం, అజిలాపురం వెంకటేష్ గౌడ్, తొంట సత్తయ్య,ఎస్ మోతిలాల్,ఎస్ సురేష్, పిఎస్సీ డైరెక్టర్ గౌర వెంకటే, మస్కు మహేష్, గడిగే గణేష్,అరిగే అశోక్,గడిగే శ్రీనివాస్, గౌని భరత్ గౌడ్,మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి నియమాలను అయ్యప్పలు ఆచరిస్తారు

నాదర్ గుల్ మహాపడి పూజ ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న
కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జనవరి 01,(ప్రజా కలం)

ఏకభుక్త భోజనం, ఉపవాసం, బ్రహ్మోగడియాల్లో స్నానం పూజక్రతువు నిర్వహించడం అంతా ప్రకృతి నియమాలను పాటించటమేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ, ఇరుముడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ 41 దినాలకు పైగా ఎంతో నిష్టతో ఉండటం వల్ల గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మంచి ఆరోగ్యం సమాజానికి ఇస్తున్నారని కొనియాడారు.

నిత్య జీవితంలోనూ మంచి అలవాట్లను కొనసాగిస్తే పేరు, ప్రఖ్యాతి, అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని గుర్తు చేశారు.

నేడు ప్రజలకు డబ్బు కంటే ఆరోగ్యం ముఖ్యమని కిచ్చెన్నగారు సూచించారు.

పూజక్రతువుకు హాజరైన లక్ష్మారెడ్డికి గురుస్వామి అశోక్ సహా ఇతర స్వాములు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అయ్యప్ప స్వాముల ఆశీస్సులు తీసుకుని.. క్షేమంగా వెళ్ళి రావాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, యెల్మేటి అమరేందర్ రెడ్డి, బంగారు బాబు, శంకర్ గురుస్వామి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్, ఆనందరెడ్డి, సుభాన్ యాదవ్, వెంకటేష్ యాదవ్, నవారు మల్లారెడ్డి, మర్రి లింగారెడ్డి, వెంకటేష్ గౌడ్ నర్సింహా చారి సహా జి. హనుమంతరావు గురుస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కడ్తాల్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్

కడ్తాల్, జనవరి 01, (ప్రజా కలం)

కడ్తాల్ గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కడ్తాల్ మండలం కేంద్రంలో 2025 నూతన సంవత్సర సందర్భంగా 2025 సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని బట్టర్ ప్లై సిటీ ఫార్మ్ హౌస్ లో నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ కేకు కట్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు పిప్పల యాదయ్య, సేవా లాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతి నాయక్, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ బాబా, రాజేందర్ గౌడ్, శివ, ఉపేందర్, రాఖి నాయకులు పాల్గొన్నారు.

సబితా ఇంద్రారెడ్డి కి న్యూ ఇయర్ శుభాకాంక్షలు
తెలిపిన అర్కల కామేష్ రెడ్డి

ప్రజలందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జనవరి 01, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి తదితరులు పాల్గొని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, సిద్దాల లావణ్య, భూపేష్ గౌడ్, మరియు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, టిఆర్ఎస్ పార్టీ సభ్యులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అవినాష్ మాచర్ల, రామన్,మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి గారి అభిమానులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎనుముల రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జనవరి 01, (ప్రజా కలం)

2025 నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎక్స్ రోడ్డును అంబేద్కర్ చౌరస్తా గా నామకరణం చేసిన తలకొండపల్లి దళిత బహుజన సంఘాల నాయకులు

తలకొండపల్లి,జనవరి 01, (ప్రజా కలం)

తలకొండపల్లి మండల కేంద్రం అడ్డ రోడ్డు జంక్షన్ నందు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేసి అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేయడం జరిగింది. అంబేద్కర్ అందరివాడుగా భావించి పార్టీలకతీతంగా ఆ మహనీయుని గౌరవిస్తూ ఈ బృహత్కర కార్యక్రమానికి సహకరించి శ్రీకారం చుట్టిన అన్ని రకాల పార్టీల నాయకులు, పెద్దలు, మేధావులు, అంబేద్కరిస్టులకు ధన్యవాదాలు తెలిపారు.

యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం హర్షణీయం

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అమనగల్, జనవరి 01, (ప్రజా కలం)

అమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు సోదరుడు నరసింహ కల్వకుర్తి హైవే ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ చాయ్ టీ స్టాల్ ప్రారంభోత్సవంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక, స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం హర్షించాల్సిన విషయం అని,యువత స్వయం ఉపాధి రంగంపై దృష్టి సారించి ఎవరికి నచ్చిన రంగాల్లో వాళ్ళు ముందుకు వెళ్తూ ఆర్థికంగా రానిస్తూ,అనుకున్న విజయాలు అందుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్– సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ య్యాట నరసింహ,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జగన్,వట్టణ అధ్యక్షులు మాణయ్య,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రచ్చ శ్రీరాములు,కాలే మల్లయ్య, ఖాదర్,అవ్వారి శివలింగం,ఖాదర్,చంద్ర శేఖర్,మాజీ సర్పంచ్లు అమర్సింగ్,ఈశ్వర్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు రఘు,దినేశ్,కొండల్, రెడ్డి,మహేష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మోర్తాడ్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 01

సమ సమాజంలో మహిళలు ఆర్థికంగా అన్ని విధాలుగా ఎదగాలని డ్వాక్రా సంఘాల ద్వారా శ్రీనిధి రుణాలు ఇచ్చి సమాజంలో నిలదొక్కుకునే విధంగా ప్రోత్సహిస్తున్నామని ఐకెపి (డీఆర్ డీఏ) ఏపీఎం ల జిల్లా అధ్యక్షులు మాణిక్యం అన్నారు. బుధవారం మోర్తాడ్ మండలంలోని శేట్ పల్లి గ్రామంలో పిండి గిర్ని, మ్యాచింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో దాసు, భారత్ సేవ పురస్కార్ అవార్డు గ్రహీత మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు

గజ్వేల్:01 జనవరి

(ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా బుదవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం, ఎడ్యుకేషన్ హబ్ బాలుల బీసీ హాస్టల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి, ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమి రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సురేష్ ,కన్నా యాదవ్, హనుమండ్ల నాగరాజు నేత, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, గాడిపల్లి శ్రీనివాస్, అజార్, జంగం రమేష్, అంజి యాదవ్, అజ్జర్, దయ్యాల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

చెరుకు ముత్యంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 01.

దివంగత నేత మాజీ మంత్రి చెఱకు ముత్యం రెడ్డి జయంతిని పురస్కరించుకొని తొగుట మండలం బండారుపల్లి మెట్టు గ్రామంలో కేంద్రంలోని దివంగత నేత మాజీ మంత్రి ముత్యంరెడ్డి విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి మాట్లాడుతూ మహానేతలు ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచే ఉంటారనడానికి మంచి ఉదాహరణ దివంగత నేత చెఱకు ముత్యంరెడ్డి అని, తన మాటల ద్వారా చేతల ద్వారా ప్రజలకు దగ్గరై వారి అభ్యున్నతికి కృషిచేసి అనుకోకుండా అసువులు బాసిన నేత ఆన్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఎక్కుపెట్టిన దుష్ప్రచారాన్ని చిరునవ్వుతో ఎదుర్కొని నిలబడ్డాడు అని కొనియాడారు. వ్యక్తిత్వాన్ని రాజకీయాలకు బలిపెట్టని నాయకుడు సీఎంఆర్ అని, నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయత ఉట్టిపడేవని, మాట తప్పని, మడమ తిప్పని ఆయన గుణమే ప్రజల కోసం ఎంతదూరమైనా వెళ్లేటట్టు చేసిందని వ్యవసాయ పునరుజ్జీవనానికి బాటలు పరిచారన్నారు. పల్లెలు మళ్లీ కళకళలాడేలా చేశారని దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిన మహోన్నత నాయకుడు సిఎంఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, సీనియర్ నాయకులు పడాల మల్లేశం, దొమ్మాట గ్రామ అధ్యక్షుడు బొర్రోల్ల స్వామి, మద్దెల శ్రీకాంత్, అప్పాయిపల్లి సత్తయ్య, చంద్రం, స్వామి, కర్రె ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీ బస్ స్టేషన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్

ఆకస్మిక తనిఖీలు

ప్రయాణికుల సౌకర్యాల పై ఆరా,భద్రత పై డ్రైవర్ లతో మాట ముచ్చట

కాంటోన్మెంట్ జనవరి1

ప్రజాకలం ప్రతినిధి

జూబ్లీ బస్టాండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులకు అందిస్తున్న సేవలు సౌకర్యాలపై ఆరా తీశారు.బస్టాండ్ లో వినియోగంలో ఉన్న టాయిలెట్స్ ను పరిశీలించారు. రోడ్డు భద్రతా మాసం సందర్భంగా డ్రైవర్ మాట్లాడారు.రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. బస్ట్ స్టాండ్ లోని క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు. నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. జేబీయేస్ లోసేవలు అందిస్తున్న కార్గో సెంటర్ ను పరిశీలించారు. పార్శిల్ లు పంపిణి సేవల పై ఆరా తీశారు. శానిటేషన్ సిబ్బందితో ముచ్చటించారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు.బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు. షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాల్స్ లో అధిక రేట్లకు వస్తువులు అమ్మరాదని,ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రింకింగ్ వాటర్, ఫ్లాట్ ఫాంలను పరిశీలించారు.ఫ్లాట్ ఫాంలపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముటాగోపాల్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన లంబడి తండా నాయకులు

హైదరాబాద్,జనవరి01,(ప్రజా కలం ప్రతినిధి)

నూతన సంవత్సర సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాలను బాగ్ లింగంపల్లి లంబాడి తండా వాసులతో కలిసి లంబడి తండా అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ నూతన సంవత్సరం సందర్భంగా లంబాడి తండా స్థానిక నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్త్య కళ్యాణ్ నాయక్ గ్రేటర్ అధ్యక్షుడు సేవాలాల్ సేన బిఆర్ఎస్ ఎస్టీ అధ్యక్షుడు, రామ్ నగర్ డివిజన్. ఒబా నాయక్,దేవేందర్ రెడ్డి,ముచ్చకుర్తి ప్రభాకర్. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి,జనవరి01, (ప్రజా కలం ప్రతినిధి)

ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ఆనంద్ బాగ్ లోని బుధవారం శ్రీ సాయి బాబా వారికి ప్రత్యేక అభిషేకం నూతన వస్త్రాలంకరణ పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు,పూజారి సత్య పండిట్ తెలిపారు.ఈ పూజా కార్యక్రమాలకు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బాబాకు పూజను ఆచరించినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ కమిటీ సభ్యులు చైర్మన్ సుభాష్,ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మారావు, ట్రెజరర్ రామకృష్ణ,ఆర్ఎస్ మూర్తి,మల్లికార్జున్,నాగ మురళి తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి సేవలు చిరస్మయం

బిజెపి రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి

గజ్వేల్:01 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

దివంగత మాజీ ఎమ్మెల్సీ మాదాడి రంగారెడ్డి సేవలు చిరస్మయంగా నిలిచిపోతాయని ఆయన కుమారుడు బిజెపి రాష్ట్ర నాయకులు మా దాడి జస్వంత్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా

నివాళులర్పించారు. ఆయనతోపాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే దివసంతనేత గజ్వేల్ సైదయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో రంగారెడ్డి పాత్ర గొప్పదని ఆయన గుర్తు చేశారు. ఇందిరా గాంధీ కుటుంబంతో సన్నిహితంగా ఉంటూ ఉమ్మడి మెదక్ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోయిన ఘనత ఉందన్నారు. అప్పట్లో ప్రభుత్వ కార్యాలయాలు గజ్వేల్ కు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించినట్లు ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా అనేక కుటుంబాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఘనత కూడా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో రంగారెడ్డి సేవలు గుర్తు చేసుకుంటారని ఆయన చెప్పారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే దివంగత గజ్వేల్ సైదయ్య నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి గజ్వేల్ అభివృద్ధి సాధించి పెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. రంగారెడ్డి ద్వారా రాజకీయాలకు వచ్చిన సైదయ్య నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ముద్ర వేసుకున్నారని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఇద్దరు నేతలు కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉప్పల మధు, వెంకట్ రెడ్డి, కొనే రాజిరెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, అయిల మహేందర్, కొనే రాజశేఖర్ రెడ్డి, హరి కుమార్, హైదర్ ఇక్బాల్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి జనవరి 01.

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాయపోల్ మండల మాజీ అధ్యక్షులు సత్తి గారి రవీందర్ రెడ్డి. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పైన చర్చించుకున్నారు. అదేవిధంగా కార్యకర్త నుండి మొదలుకొని ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేసే రాను ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

ఘనంగా టీచర్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు

టీచర్ సత్యనారాయణ అభినందనీయుడు -మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్:01 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం బుధవారం 4 సంవత్సరం 184వ రోజుకు చేరుకుంది, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో టీఎస్ యు టీ ఎఫ్ రాష్ట్ర నాయకుడు లయన్ టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా లయన్ క్లబ్ ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని సత్యనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమ విద్యను అందజేస్తూ మంచి గుర్తింపు పొందారని అన్నారు, అనంతరం టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రతి ఒక్కరూ సేవ నిరతి కలిగి ఉండాలని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,నేతి శ్రీనివాస్, పరమేశ్వర చారి, ఎన్సీ సంతోష్,అజయ్, అమర నాగేందర్, ఆదిమూలం నారాయణ, నర్సింలు గౌడ్, టీచర్ నర్సింలు,వళ్లంకొండ శ్రీనివాస్,పీ నర్సింలు,రాము తదితరులు పాల్గొన్నారు

సి ఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 01, ప్రజా కలం ప్రతినిధి:

నూతన సంవత్సరం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మరియు సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు బుధవారం కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం బండి రమేష్ సీఎం రేవంత్ యొక్క ఆశీస్సులు తీసుకున్నారు. ప్రస్తుత రాజకీయాలపై నేతలు చర్చించుకున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి ఈ సంవత్సరం ఆశాజనక పరిస్థితులు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com